ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 18-09 -2025 సంపుటి: 27 సంచిక: 156
Thursday 18- 09- 2025 Vol.No 27 Issue No .156
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణుబెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

భోపాల్,సెప్టెంబర్17 : నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో



చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ

మిగతా2లో..

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది



- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

హైదరాబాద్,సెప్టెంబర్17 : ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు-క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం.



మిగతా2లో..

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

- జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి




విశాఖపట్నం,సెప్టెంబర్17 : దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ

మిగతా2లో..

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్17 : తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది



అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా2లో..

# ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

- చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
- మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,సెప్టెంబర్17 : ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ

మిగతా2లో..

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ది చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్,సెప్టెంబర్17 :నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో




రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం

మిగతా2లో..

# గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు

- ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు
- దామోదర,పొన్నం సూచన

హైదరాబాద్,సెప్టెంబర్17 : రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ



మిగతా2లో..

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

ప్రజాపాలనలో జెండా ఎగరేసిన మంత్రి శ్రీధర్ బాబు



సూర్యాపేట,సెప్టెంబర్17: సాయుధ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పాత్ర ఎనలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల

మిగతా2లో..

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

- పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు
- ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది
- వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి
- సిఎం చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం,సెప్టెంబర్17 : మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత





వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో

మిగతా2లో..

# తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

- విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్



అమరావతి,సెప్టెంబర్17 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. తెలంగాణ విమోచన దినోత్సవ

మిగతా2లో..

# ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,సెప్టెంబర్17: ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు-నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.

మొదటిపేజీ తరువాయి..

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు–న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ–పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు–ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ–, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు

మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు– ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు–చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు– హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు– ప్రైవేటు– ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు– చెల్లించినట్లు– తెలిపారు. 2014–23 నవంబర్ వరకు సగటు–న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు–న రూ.75 కోట్లు–చెల్లించినట్లు– చెప్పారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటు దారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు– చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్–1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు–కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు.2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు– తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ– కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ– ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

## కన్నాయిగూడెం లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం




ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం బీసీ జేఏసీ కన్నాయి గూడెం మండలం అధ్యక్షుడు ముదురుకొల్ల బిక్షపతి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించి వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 మన తెలంగాణకు స్వతంత్రం రాలేదని 1948 సెప్టెంబర్ 17 తారీఖున మనకు స్వతంత్రం వచ్చిందని అధ్యక్షులు అన్నారు. స్వతంత్రం మనకు సర్దార్ పటేల్ వల్ల వచ్చిందని తెలంగాణకు విమోచన జరిగి 77 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు 56% ఉన్న బీసీలు ఒకరు కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదని 4% ఉన్న అగ్రవర్ణాల ముఖ్యమంత్రిగా పాలించారని. రాబోయే రోజులలో బీసీ బిడ్డ ముఖ్యమంత్రి కావ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ యూత్ అధ్యక్షుడు బొగ్గుల సంతోష్, నాయకులు మంగళారపు సత్యం, నరెడ్ల అశోక్, బొగ్గుల రామయ్య , బొగ్గుల భాస్కర్ , పూజారి స్వామి , కటకం మల్లయ్య, అబ్బు రమేష్, ఆకుతోట రాములు , ఆకుతోట మహేందర్, తడకల రాణా ప్రతాప్, తడకల కిరణ్, తడకల రవి, వినోద్ , రాము, పురుషోత్తం, శివ , సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బీమా చేసుకోండి దీమగా ఉండండి

## – జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎస్.ఎస్ విజయ్ కుమార్

### ఖాతాదారులు కేవైసీ చేసుకొని,బ్యాంక్ ఖాతా కు నామినేషన్ పూరించండి - ఆర్బిఐ డెవలప్మెంట్ ఆఫీసర్ గోమతి

### బ్యాంకింగ్ వ్యవస్థలపైన అవగాహన కలిగి ఉండాలి - దామరగిద్ద ఎస్బిఐ మేనేజర్ నోవా



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17,(విజన్ ఆంధ్ర): మూడు నెలల జన్ – సురక్ష క్యాంపులో భాగంగా బుధవారం దామరగిద్ద మండలం,ఉడ్మల్ గిద్ద గ్రామంలో ఎస్బిఐ దామరగిద్ద బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రమాద, జీవన భీమా ఆవశ్యకతను వివరించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ భీమా పథకాల్లో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భీమ చేయండి దీమగా ఉండండి అని అన్నారు. పీఎం – జంధన్ యోజన ప్రారంబించి పది సంవత్సరాలు అయినందున అట్టి జీరో ఖాతాలు కలిగిన ప్రతి ఒక్కరూ విడిగా రీ ఈ– కేవైసీ చేసుకొని బ్యాంక్ లో సమర్పించాలని కోరారు.లేనిచో అట్టి ఖాతాల లావాదేవీలు నిలుపుదల అవుతాయని,రీ ఈ–కే వై సి చేసుకొనే సదుపాయం సి ఎస్ పి ల నందు కూడా లబించనన్నారు.ఆన్లైన్,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏమైనా అవాంఛనీయ సంగటనలు జరిగితే 1930 కి ఫోన్ చేసి కంప్లయింట్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్.బి.ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ గోమతి మాట్లాడుతూ.. ఖాతాదారులు కేవైసీ ను తప్పకుండా చేసుకోవాలని అన్నారు.అలాగే ఖాతాదారులు నామినేషన్ ఖాతకు ఉందో లేదో చూసుకోవాలని,లేకుంటే నామినేషన్ ఖాతాకు ఇవ్వాలని అన్నారు.ఒక ఖాతాదారు నలుగురు నామినులను పెట్టుకోవచ్చు అన్నారు.దామరగిద్ద ఎస్బిఐ మేనేజర్ నోవా మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థల పైన ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని కోరారు.బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన చిన్న,సన్నకారు వ్యాపారులకు లోన్ సౌకర్యం,ముద్ర లోన్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు క్రాప్ లోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది,అనిల్,పండు,ఎస్బిఐ బిజినెస్ కరస్పాండెంట్ లు కారణం రమేష్,జనార్ధన్,సిబ్బంది,సిఎఫ్ఎల్ మద్దూర్ కౌన్సిలర్స్,టి. హన్మంత్,వెంకటేష్ పాల్గొన్నారు.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు–కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది..

## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు–న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు– బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు–లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



వరంగల్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్17(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్/ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి, డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా పరిషత్ ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ రాం రెడ్డి, జిల్లా పరిషత్ వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పి స్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో మంత్రి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు.రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ– పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ధరణి అవకతవకలను భూభారతితో తో ఆధునీకరించామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని తెలియజేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. సూర్యాపేటలో జరిగిన ప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు. అఫిడవిట్లలో ఎమ్మెల్యేలు అన్ని విషయాలూ వెల్లడించారని చెప్పారు. టీజీపీఎస్సీ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్న ఆయన.. గ్రూప్ 1 పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులపై నిందలు వేయడం అన్యాయమన్నారు.

## తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్య్రం పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు.. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల మీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.. నిజాం పాలనపై రైతులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటం తాలూకు స్ఫూర్తి నేటి తరంలోనూ ఉందన్నారు.. తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్..

# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్లగొండ ఆర్ సి , సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ మండలం, దోమలపల్లి లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు.కాగా దోమలపల్లికి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 56 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే ఈ 56 ఇళ్లలో పూర్తి అయిన ఇళ్లకు తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ సృజనాత్మక శక్తి తో నూతన ఆవిష్కరణలు చేసే సమాజ నిర్మాణ కర్తలు విశ్వకర్మలు అని మంత్రి కొనియాడారు. విశ్వ కర్మ జన్మదినం సందర్భంగా సమాజ హితం కోరుతూ నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విశ్వ కర్మ కార్పొరేషన్ కోసం క్యాబినేట్ మంత్రిగా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్య తోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని ప్రజా ప్రభుత్వం అందుకు కృషి చేస్తోందని అన్నారు. నిరుపేద విశ్వకర్మ కుటుంబాలకు చెందిన మెడిసిన్,ఫార్మా,ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులకు బాసటగా ఉంటానని, ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న వారికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిజమైన అర్హులను గుర్తించి వారి వివరాలు తనకు అందజేయాలని విశ్వ కర్మ కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు.

## తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత



ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఆశా యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించి వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అందరికీ నిరంతరం ఆరోగ్య సేవలు అందించే ఆశాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 18000 రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్నా ఆరు నెలల పిఆర్సి డబ్బులు తక్షణమే విడుదల చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కవిత.నాగమణి. మాధవి, మంజుల, యశోద,రమాదేవి,సుజాత,రాణి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లో మెటరాలజీ అధికారి తనిఖీలు

ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ లో ఉమ్మడి భూపాలపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ తనిఖీ అధికారి ఇ.శ్రీలత ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలోని చేపలు,చికెన్, మటన్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది.ములుగు జిల్లా కేంద్రంలో వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు,ఆరోపణల నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు జరపడం జరిగింది.ఈ తనిఖీల్లో ముఖ్యంగా చేపల అమ్మకం దారులు పౌను బాట్లకు బదులు,తక్కువ బరువు ఉన్న రాళ్ళ బాట్లను వాడుతున్నట్లు,ఇనుప బాట్లతో తూకం వేసినా కూడా కిలోకు 200 గ్రాముల వరకు తక్కువ తూకం వస్తున్నట్లు తనిఖీలో తేలింది.సరియైన ధర చెల్లిస్తున్న వినియోగదారులకు సరిగ్గా తూకం వేసి ఇవ్వాలని,లీగల్ మెట్రాలజీ డిపార్టుమెంటు వారి నియమ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం త్రాసులను,బాట్లకు ప్రభుత్వ ముద్రలు వేయించి, విక్రయించుకోవాలని వ్యాపారులను హెచ్చరించారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి ఆర్మూర్ సబ్ కలెక్టర్ మరియు ఏసీబీ లకు వినతి పత్రం

ఆర్మూర్ సెప్టెంబర్17:(విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ లో బుధవారం నాడు తాళ్ల రాంపూర్ లో జర్నలిస్టుపై వి డి సి చేసిన దాడిని ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెంతో పాటు సీనియర్ జర్నలిస్టులు వీడీసీ చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తూ ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, మరియు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి లకు వినతి పత్రాలు అందజేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మరియు జర్నలిస్టులందరికీ రక్షణ కల్పించాలని కోరడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షులు సందీప్, సంజీవ్ లు మాట్లాడుతూ వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్ట్ పై కొందరు వ్యక్తులు వీడిసి ముసుగులో దాడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులు సైతం దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పద్మయ్య,





రాజేశ్వర్ గౌడ్,పుట్టి మురళి, సాత్పుతే శ్రీనివాస్, నరేందర్, జాన గౌడ్, జాన రమేష్,క్రాంతి, సుదర్శన్,రాజేష్, చరణ్ గౌడ్, మహేష్, గణేష్ గౌడ్, శ్రావణ్, రాజేందర్,చక్రధర్, దినేష్, శ్రావణ్, సాయి,కిరణ్, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులే సాయిదులై చేసిన పోరాటం

**నిజాం నిరంకుశాత్వాన్ని దునుమాడిన తెలంగాణ సాయుధ ధీరత్వం**

**అట్టడుగు వర్గాల సాయుధ వీరుల నుండి అగ్రవర్ణ నేతల సంయుక్త త్యాగమే తెలంగాణ సాయుధ పోరాటం**

**హనుమకొండ బీసీ భవన్ లో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి వేడుకలు**

**అమరవీరుల పోరాటపటిమను కీర్తించిన కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**

**వేడుకలలో పాల్గొన్న సకలజన కులాలకు చెందిన ప్రతినిధులు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు....అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.... నిజాం నిరంకుశ పాలనను తరిమికొట్టేందుకు కులమత బేధాలు పక్కనపెట్టి కమ్యూనిస్టులు గాందేయవాదులు, ఆర్య సమాజ్ కార్యకర్తలు సమైక్యతతో సాయుధ పోరాటం సాగించారని... ఈ పోరాటంలో సామాన్యులే సాయుధులై రజాకారులను తరిమికొట్టారని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. తన అమరత్వంతో చరిత్రను వెలిగించినా తెలంగాణ తొట్ట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యలతో సహా సాయుధ పోరాటానికి పోలికేకగా మొలిచిన ఆదివాసి యోధుడు కొమరం భీమ్ లాంటి సకల జన సాయుధ పోరాట యోధుల త్యాగాల ఫలితం, ఎందరో



వీరుల వీరోచిత పోరాటం వలన తెలంగాణ ప్రాంతంలోని ప్రజలు నాటి నిజాం నుంచి, నేటి ప్రజా ప్రభుత్వం వరకు స్వేచ్ఛ వాయువులను పీలుస్తున్నారని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, స్వామి శ్రీ రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, బహుజన వీరనారి చాకలి ఐలమ్మ, బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్, నల్ల నర్సింహులు, షేక్ బందగి, ఠాను నాయక్, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి, దేవులపల్లి, వెంకటేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుంటేనే తెలంగాణకు ఆత్మ గౌరవం అని అన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, దాశరథి కృష్ణమాచార్య, సుధాల హనుమంతు, షోయబుల్లాఖాన్, బండి యాదగిరి వంటి సాహితీ మూర్తులకు ఘనమైన నివాళులు అర్పించడమే సాధించిన తెలంగాణకు అర్థమని సుందర్ రాజ్ యాదవ్ కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధులు చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని మరో మహోజ్వల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న సామాజిక తెలంగాణ వైపు పడుతున్న ప్రస్తుత అడుగుల్లో సకల జనులతో కలిసి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అందులో బహుజనులు ముందుండాలని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఓబీసీ నాయకులు రాజగోపాల్, వేణుమాధవ్, రాము, సకలజన కులాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవితంలో మార్పుల సవాళ్లు ఎదుర్కునేందుకు పోషకాహారం ముఖ్యం

### కేంద్ర సమాచార శాఖ ఫోటో ఎగ్జిబిషన్, పోషణ మాసోత్సవాలను ప్రారంభించిన మంత్రి సీతక్క.

ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మారుతున్న జీవనశైలి మార్పుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్య సవాళ్లను ఎదుర్కునేందుకు పోషకాహారం తీసుకోవాలని, ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అన్నారు. కేంద్ర సమాచార శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుదవారం స్థానిక గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌కు, పోషణ మాసోత్సవాల ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథిగా విచ్చేసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లను కేంద్ర సమాచార శాఖ తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పోషణమాసం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఉద్దేశించిన ఎగ్జిబిషన్‌కు వేదికగా ములుగు ఎంచుకోవడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, పాల్గొన్నారు.




## భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తెచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ....

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): భైంసా భారత కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా భైసాలోని ఎస్ఎస్ జెన్యూన్ ఫ్యాక్టరీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మోడీ 13 సంవత్సరాల పాలనలో ఎన్నో విజయాలు సాధించగలగామని నేడు 12వ స్థానము నుండి అభివృద్ధిలో ప్రపంచంలో మూడవ స్థానానికి తెచ్చామంటే అది మోడీ ఘనతేనన్నారు. కేంద్ర ప్రభుత్వ హయాంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నేడు గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి అంటే అది మోడీ ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సేవ పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ చిన్నారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ తాడేవారు సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## రైతులు ఎవరు అధైర్య పడవద్దు ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామూ.....

### తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజన్న



నిర్మల్ సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో భారీ వర్షాలకు తెగిపోయిన పెద్ద చెరువు కట్టను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి జరిగిన పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో చెరువు తెగిపోవడం బాధాకరమని, రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేసుకుంటున్నారని, వరి పంట పొలాల్లో ఇసుకమేటలతో నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. చెరువు మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు వివరించారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు పట్టణంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ



శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పి సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### కలెక్టరేట్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్17(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ):హనుమకొండ హంటర్ రోడ్డు దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను,తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం బిజెవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు దాదాపు 75 మంది రక్తదానం చేశారు. రక్తదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డా. విజయ్ రామరావు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మరావు , మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర నాయకులు డా పగడాల కాళీప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, దొంతి దేవేందర్ రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు సిరికొండ సంజీవ రావు, రావు అమరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి..



సూర్యాపేట సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మా ర్గంలో నడవాలని సూర్యాపేట పట్టణ స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణ చారి సూచించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల వీధిలో విశ్వకర్మ జయంతి సందర్భంగా వారికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవలు అమోఘం అని అన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోగట్టి మురళి,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహ చారి, కోశాధికారి గుంటోజు శేఖర్, ఉపాధ్యక్షులు అమరావతి దామోదర చారి, విగ్రహ దాత రంగు దిలీప్, బాణాల శ్రీనివాస్, అనుముల బ్రహ్మచారి, రామాచారి, శ్రీనివాస్ చారి, బాణాల రాము, నాగేందర్, వీరాచారి, రాము తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ): లష్కర్ సింగారం లోని యూపీహెచ్ లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..... మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన రైల్వే ఉద్యోగి





వరంగల్, హన్మకొండ జిల్లాల బ్యూరో చిఫ్ 17( విజన్ ఆంధ్ర): కాజీపేట భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డ్రిస్టిక్ట్ కు చెందిన కాళేశ్వరం మాణిక్యం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో రైల్వే ఉ్యగం పొందినారు అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్ లో కూడా అంచలంచెలుగా పైకి ఎదిగి ఉన్నత స్థాయిలో హిమాలయ వుడ్ బడ్జ్ లో కొనసాగుత్తున్నాడు ప్రస్తుతం మాణిక్యం డోర్నకల్ లోని సిగ్నల్ అండ్ టెలికాం డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నాడు మాణిక్యం బుధవారం రోజు ఆపదలో ఉన్న ఒక గర్భిణీ మహిళ కు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేశారు అనంతరం మాణిక్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లో ఒక్క సారి రక్తదానం చేస్తాను అని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారి రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటుంది మరియు ఇతరుల ప్రాణాలు కాపాడిన వారిగా మనకు మనశ్శాంతి కలుగుతుంది అని అన్నారు

# మెకానిక్ లు కలసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి..

## సూర్యాపేట టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండి శ్రీనివాస్ గౌడ్..

సూర్యాపేట సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): మెకానికులు కలసి కట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ అసోసియేషన్ బలోపేతానికి పాటుపడాలని సూర్యాపేట జిల్లా టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నూతన పట్టణ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్లో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ల సలహాలు తీసుకొని మెకానిక్ ల సంక్షేమానికి అసోసియేషన్ కృషి చేయాలన్నారు. మెకానికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు.సీనియర్ల సలహాలతో మెకానిక్ ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. చనిపోయిన మెకానిక్ కుటుంబాలకు రూ 10 లక్షలు అందించేలా ఇన్సూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయడంతో



పాటు అందరికి అండగా ఉంటానన్నారు. మెకానికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు తమ అసోసియేషన్ సభ్యులు సిద్ధంగా ఉంటారని ఐక్యంగా ముందుకు వెళుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పర్వతం మహేష్, కోశాధికారిగా ప్రగాడ సుదర్శన్, కార్య దర్శిగా రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, యమహ చారి, జాయింట్ సెక్రటరీలుగా పి.మధు, పాషా, జాయింట్ కోశాదికారిగా ఎస్.ఎల్. ఎన్.గిరి, రాంబాబు, గౌరవాధ్యక్షులుగా బత్తిని వెంకటేష్, ఎం.డి. యూసుఫ్, నర్సింహ్మా, లింగారెడ్డి, గౌరవ సలహాదారులుగా మూర్తి, నరేందర్. నగేష్, మస్తాన్, అంజన్న, రాజులతో పాటు కార్యవర్గ సభ్యులుగా సందీప్, యాకూబ్, సలీమ్, రవిందర్, వెంకటేష్, భవిత రాజు, ప్రమోద్, రాజు,బొడ్డు మధు, వేణు,వరుణ్, భాస్కర్, శంకర్, శ్రీను, సైదులు, సతీష్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిరో, టీవీఎస్ కంపెనీల డీలర్లు రాచర్ల కమలాకర్, నాగేశ్వర్రావులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క.

ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.




## ఘనంగా నిర్వహించుకున్న తెలంగాణ వీమోచన దినోత్సవాలు...



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): సోన్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 17, 1948 నిజాం కబంధ హస్తాల నుండి తెలం గాణ సంస్థానం విముక్తి పొందిన రోజు నీ పురక్షరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది మండల పార్టీ సీనియర్ నాయకులు డిస్టిక్ కౌన్సిల్ సభ్యులు ముత్కపెల్లి నరేష్ ఉప అధ్యక్షులు మద్దెల గంగాధర్ సీనియర్ నాయకులు మనోహర్ ప్రధాన కార్యదర్శి మామిడాల సంతోష్,జిల్లా నాయకులు మేకల అశోక్,గంగాధర్ గండం నర్సయ్య గారు కాంతి రవి జక్కా రాజేశ్వర్ గారు కుమ్మరి ప్రశాంత్ శ్రీను రాజు నూనె సింగరపు పోశెట్టి కిషన్ అర్క రమణ సురేష్ మోర్తాడ్ గోపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

## ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్

కాగా, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు...



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): లిమన భారత మత ముద్దు బిడ్డ గౌరవ శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు సోన్ మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది . ప్రధాని నరేంద్ర మోడీ తన జీవితాన్ని దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని. భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంచాలని తన ఆశయంగా చెప్పడం జరిగింది. అంతేకాకుండా దేశంలోని ప్రతి బిజెపి కార్యకర్త నరేంద్రుడి అడుగుజాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుపోతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్కపెల్లి నరేష్ ,ప్రధాన కార్యదర్శి మామిడాల సంతోష్, ఉప అధ్యక్షులు మద్దెల గంగాధర్ ,సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, సీనియర్ నాయకులు మనోహర్ గారు జిల్లా నాయకులు మేకల అశోక్ , గంగాధర్ ,గండం నర్సయ్య , కాంతి రవి, జక్కా రాజేశ్వర్ , కుమ్మరి ప్రశాంత్, శ్రీను, రాజు, నూనె సింగరపు పోశెట్టి, కిషన్ ,అర్క రమణ, సురేష్ ,మోర్తాడ్ గోపి ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# ఎస్సారెస్పీకి భారీగా వరద.. 37 గేట్లు ఎత్తివేత



నిజామాబాద్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ?కు ఎగువ నుంచి భారీగా వరద కొనసాగుతోంది. దీంతో అధికారులు 37 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో గోదావరి కి భారీగా వరద వస్తోంది. దీంతో ఎస్సారెస్పీలోకి 1.90 లక్షల క్యూసెక్కుల ఇన్?ఫ్లో వస్తోంది. మంగళవారం 1.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. బుధవారం మరింత పెరిగింది. దీంతో అధికారులు దిగువకు నీటి విడుదలను భారీగా పెంచారు. 37 గేట్లు ఎత్తి 2,58,705 క్యూసెక్కులు వదులుతున్నారు. కాలువల ద్వారా నీటి విడుదల ప్రాజెక్ట్ఎస్కేప్ గేట్ల ద్వారా 4 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వరద కాలువకు 6,735, కాకతీయ కాలువకు 4 వేలు, సరస్వతి కాలువకు 800, లక్ష్మి కాలువకు 200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మిడ్ మానేరు,లోయర్ మానేరు డ్యాం (LMD)లు నిండటంతో వరద కాలువ ద్వారా నీటి విడుదలను తగ్గించారు. మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 701 క్యూసెక్కుల నీరు పోతోంది.

క్రమంగా తగ్గుతున్న నీటిమట్టం

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో అధికారులు నీటి విడుదలను భారీగా పెంచారు. ఇన్‌ఫ్లో కంటే ఔట్‌ఫ్లో అధికంగా ఉండేలా చూసుకుంటున్నారు. దీంతో జలాశయం నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 1.90 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా.. 2,75,372 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 1091 (80.5 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1088.1 (70.14 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది. గోదావరిలోకి భారీగా నీటిని వదులుతుండటం తో పరీవాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) :జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు.ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు.అనంతరం భారీ వర్షాల కారణంగా పశు వులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యం,పేదల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. "ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ



రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు బుక్స్ వితరణ చేసిన బీజేపీ నాయకురాలు

విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76 వ జన్మదినమును పురస్కరించుకొని నారాయణ పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీజేపీ పార్టీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి 80 మంది విద్యార్థులకు బుక్స్,పెన్సిల్స్ క్యారమ్ బోర్డ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం 18-09-2025


# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో తెలంగాణ విలీనం

## జిల్లా పోలీస్ కార్యాలయం జాతీయ జెండా ఎగరవేసిన: ఎస్పీ



భూపాలపల్లి జిల్లా 17 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ- సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారత దేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి – ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ శ్రీ నరేష్ గారు, భూపాలపల్లి డీఎస్పీ శ్రీ సంపత్ రావుగారు, ఆర్ఐ రత్నం గారు, సిఐలు ఎస్ఐలు, డిపిఓ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## రెజ్యూమె పై ఒక రోజు వర్క్ షాప్



ఖమ్మం సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): మారుతున్న సాంకేతిక లో ఏ.ఐ. కీలకపాత్ర పోషిస్తున్న తరుణంలో విద్యార్థులు ఇంగ్లీషు లో రెజ్యూమె/బయోడేటా తయారు చేసుకునే విధానం పై తృతీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు కార్యశాల, నిర్వహించటం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఏ ఉద్యోగం కోసమైనా ముందస్తు సమర్పించేది రెజ్యూమె అని అన్నారు. ఇంగ్లీష్ విభాగాధిపతి డా. ఏ నర్సమ్మ ఆధ్వర్యంలో యూజ్ ఆఫ్ టూల్స్ మేకింగ్ ఆఫ్ రెజ్యూమె పై వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్. శాస్త్రి, డా. సీహెచ్. శ్రీనివాస్, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, ఇంగ్లీష్ విభాగ అధ్యాపకులు డా.ఎం.రాంబాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. కె. రవికుమార్, డా. డి. బంగారి, డా. విజయలక్ష్మి, సరిత, శివాజీ, కోటేశ్వరరావు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు


## తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సమావేశం నిర్వహించారు . తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ జిల్లా పర్యటన సందర్భంగా, ఆయన ఆదిలాబాద్ జిల్లా క్రైస్తవ సంఘం అధికారులు పాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, పాస్టర్లు క్రైస్తవ స్మశానవాటికకు భూమి, బీసీ-సీ కుల ధృవీకరణ పత్రం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ వంటి వారి సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా, చైర్మన్ జిల్లా కలెక్టర్ లు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్యామల దేవి, మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ కలీం అహ్మద్ , ఫాస్టర్లు, తదితరులు ఉన్నారు.

## కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ పూజ మహోత్సవ కార్యక్రమం..!





కాప్రా/సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి): కాప్రా సర్కిల్ భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి పూజ మహోత్సవ కార్యక్రమానికి కుషాయిగూడ ఎస్. హెచ్. ఓ. భాస్కర్ రెడ్డి హాజరై విశ్వకర్మ పతాకన్ని ఎగరవేయగా కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం కొనసాగింది ఈ కార్యక్రమానికి విశ్వకర్మ ట్రస్ట్ కాప్రా చైర్మన్ కలకొండ బిక్షపతి, కాప్రా కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గజ్వేల్ వెంకటేష్ చారి, అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ లయన్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు వడ్లోజు జ్యోతిర్మయా చారి, మహంకాళి నరసింహ చారి, డాక్టర్ మండా సురేష్, శ్రీనివాస్ చారి, మారోజు నరసింహ చారి, హనుమయ్య, హనుమంతరావు ,అధ్యక్షులు రాజు చారి ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి కోశాధికారి సద్గురు చారి కార్యవర్గ సభ్యులు భార్గవ చారి, నరసింహ చారి, గగన్ కుమార్, పూర్ణాచారి, ప్రకాష్ బాబు, యాదగిరి చారి, సంపత్ చారి, శేఖర్ చారి, రాంబాబు, చంద్రశేఖర్ చారి మరియు అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు

# లోకల్ బాడీ ఎమ్మెల్సీ రెసులో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





నిజామాబాద్ సెప్టెంబర్17:(విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారం మరో ఉప ఎన్నికకు దారితీస్తుందా అనే చర్చ సాగుతుంది. పార్టీ నుంచి వేటుపడిన వెంటనే కవిత తన శాసన మండలి సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో నిజామాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై జోరుగా చర్చ సాగుతోంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత రాజీనామా తో కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. లోకల్ బాడీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన టీ.పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి (జీసీఆర్) రెసులో ముందు వరుసలో నిలిచారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అండదండలతో కామారెడ్డికి చెందిన యువ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డికే ఎమ్మెల్సీ టికెట్ దక్కే అవకాశం కన్పిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి యాక్టివ్ గా పని చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ఇంచార్జిగా పని చేసిన సమయంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి అటాచ్ అయ్యారు. అదే సమయంలో కామారెడ్డి మున్సిపాలిటీలో చైర్మన్ పై అవిశ్వాసం పెట్టిన సమయం లో చంద్రశేఖర్ రెడ్డి భార్య గడ్డం ఇందుప్రియ చైర్పర్సన్ గా పని చేశారు. 9 నెలల పాటు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా యాక్టివ్ గా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. పార్టీకి చేసిన సేవలకు గాను గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి ఇటీవల టీ.పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. రెండేళ్ల వ్యవధిలోనే చంద్రశేఖర్ రెడ్డి పార్టీలో చేరిన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అధిష్టానంతో సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు. టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు మేరకు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఎమ్మెల్సీ పై జీసీఆర్ కన్ను

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కవిత రాజీనామా చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నిక అనివార్యం కానుంది. ఒకవేళ ఎమ్మెల్సీ గా కవిత రాజీనామా యాక్సెప్ట్ అయితే కాంగ్రెస్ పార్టీ ఆ స్థానం పై దృష్టి పెట్టింది. మరో రెండేళ్లు పాటు ఎమ్మెల్సీ పదవి కాలం ఉండటం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు దృష్టి సారించారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ పోస్ట్ కోసం నజర్ పెట్టారనే చర్చ ఉపందుకుంది. కాంగ్రెస్ పార్టీ లో యువతకు పెద్ద పిట వేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న ప్రచారంతో జీ సీ ఆర్ పేరు రాష్ట్ర స్థాయిలో చర్చ సాగుతుంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ల అండదండలతో ఎమ్మెల్సీ ఇస్తారనే టాక్ కామారెడ్డి కాంగ్రెస్ లో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ అధిష్టానం సైతం చంద్రశేఖర్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జోరుగా సాగుతుంది.

2020లో జరిగిన ఉప ఎన్నికలో స్థానికసంస్థల ఎమ్మెల్సీగా కవిత ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీగా ఉన్న డాక్టర్ భూపతిరెడ్డిపై అనర్హత వేటుపడడంతో ఉప ఎన్నిక రాగా, కవిత బరిలో నిలిచి గెలిచారు. ఆ స్థానం కాలపరిమితి ముగియడంతో 2022 జనవరిలో నిర్వహించిన ఎన్నికల్లో కవిత మరోసారి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కవిత ఎమ్మెల్సీ ఎన్నిక సమయంలో అప్పుడు చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉండగా క్యాంప్ రాజకీయం చేసిన అనుభవం ఉండటం, యువతకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయంతో జీసీఆర్ పేరు తెరపైకి వస్తున్నట్లు సమాచారం. 2028 వరకు కాలపరిమితి ఉన్నప్పటికీ తాజా పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్కు గురైన కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఆమె రాజీనామాను ఆమోదిస్తే ఉప ఎన్నిక నిర్వహించాల్సిందే.


సీఎం నోట చంద్రశేఖర్ పేరు

ఇటీవల కామారెడ్డిలో భారీ వర్షాలు కురిసిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు పర్యటించారు. జీ ఆర్ కాలనీలో పర్యటిస్తున్న సమయంలో చంద్రశేఖర్ రెడ్డి ఎక్కడ అనీ మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియను బహిరంగానే పిలువడం చర్చనియాంశంగా మారింది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి నోట చంద్రశేఖర్ రెడ్డి పేరు పిలువడం పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారింది. కామారెడ్డి పర్యటన నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో హెలిప్యాడ్ వద్ద సీనియర్ నేత షబ్బీర్ అలీ వర్గీయులను కాదని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వర్గీయులకు మాత్రమే సీఎం రేవంత్ రెడ్డి సమయం ఇవ్వడం చుసిన కాంగ్రెస్ నేతలు జీ సీ ఆర్ ప్రాధాన్యతను చర్చించుకుంటున్నారు.

ఇటు పీసీసీ అధిష్టానంకు... అటు సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా చంద్రశేఖర్ రెడ్డి ఉంటున్నరనేది చర్చ పార్టీ వర్గాల్లో అందరికి తెలిసిందే. కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఏకచక్రాధిపత్యం ఉన్న తరుణంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో పీసీసీ కార్యవర్గంలో పోస్ట్ రావడంతో షబ్బీర్ అలీ వర్గీయలు జీర్ణించు కోలేకపోయారు. ఒకదశలో కామారెడ్డి కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా మారిపోయాయి. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు నిర్వహించిన యాత్రలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాల్గొని పార్టీ దృష్టిలో పడ్డారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు సేవ అందిస్తూనే, తమ గౌరవాన్ని కాపాడుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కలెక్టర్ , మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అందరికి తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు తాము చేయ గలిగినంత సేవలు అందించాలని సూచించారు. నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతానికి గౌరవ వందనం చేసారు. ముందుగా జిల్లా కలెక్టరు, డిసిపి లు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాల య సంస్థ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఇఓ విజయ కుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ స్టేట్ పై పోలీసు చర్య విద్రోహమే పోటురంగారావు పిలుపు



ఖమ్మం ఆర్ సి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): 1948 సెప్టెంబర్ 17హైదరాబాద్ పై కేంద్ర ప్రభుత్వం,రజాకార్లు తీసుకున్న పోలీస్ చర్య నిజాం పాలకులకు వ్యతిరేక సాగిన తెలంగాణ ప్రజల వీరోచిత సాయుధ పోరాటాన్ని క్రూరంగా అణచి వేసిన విద్రోహ చర్యగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూట రంగారావు విమర్శించారు. మంగళవారం కంభం లో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి జరిగిన విద్రోహ దినం సందర్భంగా సభనునిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూట రంగారావు మాట్లాడుతూ, నెహ్రూ పోలీసు యూనియన్ సైన్యాలు చేరే వలన ప్రజలు విముక్తి చెందకపోగా భూస్వామ్య దోపిడీ ఆధిపత్యాలకు మరో రూపంలో తిరిగి బానిసలు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు చర్యను ప్రజలు విమోచన చర్యగా కాక విద్రోహ చర్యగా భావించారని ఇది ఎంతైనా సమజసమేనని ఆయన అన్నారు. యూనియన్ సైన్యాలు సంస్థానాల్లోకి ప్రవేశించక ముందు ప్రజలకు కమినిస్ట్ పార్టీ ఇంటికి వస్తాయి. కార్యకర్తలకు కూడా కొన్ని భ్రమలు ఉండేవని యూనియన్ సైన్యాలు భూసంపంలో దోపిడీ పేర్లను వ్యతిరేకంగా తమకు అండగా నిలుస్తాయని వారు ఆశించారని,కానీ వాటి ఆచరణ చూసిన తర్వాత వీరి భ్రమలన్నీ పటా పంచలు అయ్యాయని ఆయన తెలిపారు. యూనియన్ సైన్యాలు ప్రజలపై సాగించినహ త్యాకాండను, అకృత్యాలను దురాగతాల విమర్శిస్తూ ప్రజాసాహిత్యం వెలుగులోకి వచ్చిందని ఆయన తెలిపారు. పోలీసు చర్య ప్రజల ప్రజాస్వామ్యాన్ని అణచివేసిందని, భూస్వాములకు ప్రజాస్వామ్యాన్ని కార్మికులు రైతులకు నియంత్రణత్వాన్ని చేకూర్చి పెట్టిందని, కనుక ఇది వెనకడుగని ప్రగతి వ్యతిరేక చర్యని అభివృద్ధి నిరోధక విగ్రహ చర్య అని ఆయన అన్నారు. పోలీసు చర్య ప్రజల ప్రజాస్వామ్యాన్ని సంస్థానంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా దోపిడీ సమూలంగా నిర్మల కాకుండా అడ్డుకుందని ఆయన అన్నారు. కనుక తెలంగాణ సాయుధ రైతన్నా పోరాట వారసత్వాన్ని దేశంలో కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతాంగం ఏరియా లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూనియన్ సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సివైపుల్లయ్య జి.రామయ్య, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ ఎన్ ఆజాద్,పార్టీ నగర కార్యదర్శి పి శోభ, జె లెనిన్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డూను వేలం పాటలో 6,25,000/- రూపాయలతో కైవసం



కాణిపాకం, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేడు చివరి రోజు తెప్పోత్సవం సందర్భంగా శ్రీ స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డు ను వేలం వేయడం జరిగినది. వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వికలాంగుల కల్యాణ వేదిక సుభాష్ గుప్తా, హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డూను 16,25,000/- రూపాయులు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, ప్రసాద్ దేవస్థానం అధికారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్.పి సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యాసిస్తూ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ.., ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని, ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ.., తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి, మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా, ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు.

## వైభవంగా తెప్పోత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా చివరి రోజు తెప్పోత్సవం సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను పుష్కరి నందు వైభవంగా తెప్పోత్సవం నిర్వహించడం జరిగింది, స్వామి వారికి ప్రత్యేక హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం పెంచల కిషోర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేస్తున్నాం

**ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన**
**ఖమ్మంజిల్లాలో కొత్తగా 24,818 కుటుంబాలకు రేషన్ కార్డుల మంజూరు**
**ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు వేలాది రూపాయలు ఆదా**



ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ): ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా 2030 నాటికి 1 లక్ష 98 వేల కోట్ల పెట్టుబడితో 20వేల మెగావాట్ల పునర్వినియోగ శక్తి ఉత్పత్తి ద్వారా 1,14,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల ద్వారా 2000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టామన్నారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో 550 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్న మంది తెలిపారు . పేదల సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డుల పాత్ర చాలా కీలకమైందని గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు రేషన్ కార్డులు జారీలో అప్పటి పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రభుత్వం గమనించి అర్హులైన పేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు జారీ చేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు నూతనంగా 24, 818 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేశామని దాని ద్వారా 1 లక్ష 3 వేల 166 కుటుంబాలు కుటుంబ సభ్యులు ఉచితంగా రేషన్ పొందుతున్నారన్నారు. ఆర్థిక స్థితిగతులను గాడిలో పెడుతూ ప్రజలకు ఇచ్చిన అభయ హస్తం గ్యారంటీ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వము అమలు చేస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల 44 లక్షల48 వేల224 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల మహిళలు 209 కోట్ల 21 లక్షల 46 వేల రూపాయలు ఆదా చేశారు అన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ప్రభుత్వం చే 160 కోట్ల 30 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల43 వేల 852 కుటుంబాలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. పేదల సొంత ఇంటి కల సాకారానికి ప్రజాప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఈ పథకంలో ఐదు లక్ష రూపాయలు ఇంటి నిర్మాణానికి పూర్తిసబ్సిడీతో లబ్ధిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. మొదటి విడతగా ఖమ్మం జిల్లాలో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలో 122 కోట్ల 89 లక్షల జమ చేశామన్నారు. నిరు పేదలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇందుకు గాను జిల్లాలో ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 10,876 మందికి వైద్య సేవలు అందించి 22 కోట్ల 90 లక్షల 57 వేల రూపాయలను ఖర్చు చేశామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో 1 లక్ష 38వేల 790 ఎకరాల లో కొత్త ఆయకట్టును సాగు చేసి వసతి కల్పన చేస్తున్నామన్నారు. రఘునాథపాలెం మండలంలో చెరువుల కింద సాగునీటి సరఫరా చేసి మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు,1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేశామన్నారు. మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోత పథకం లింకు కెనాల్ పనులు 107 కోట్లతో మంజూరు చేశామన్నారు. మధిర నియోజకవర్గంలోని ఏరూరుపాలెం తోపాటు మధిర మండలాల్లో నాగార్జునసాగర్ జోన్ -3 రైతులకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1257 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 70,257మంది విద్యార్థులు విద్యార్థులు ఉచితంగా విద్యను పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఒక 1840 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 12,542 మంది గర్భిణీలు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు వయసుగల 35,282 మంది పిల్లలకు పౌష్టికాహారంతో పాటు విద్యను అందిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు 130 కోట్లతో వైద్య కళాశాల భవన నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 139 కోట్లతో పది రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారులుగా విస్తరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మధిర, సత్తుపల్లి పట్టణాల్లో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ వంద పడకల ఆసుపత్రులను కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పెనుబల్లిలో ఏడు కోట్ల యాభై లక్షలతో ముప్పై పడక కమ్యూనిటీ సెంటర్ ను పూర్తి చేయడం జరిగింది అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాలలో 25 కోట్ల తోపున ఖర్చు చేసి చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షల ఖర్చులు చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన క్రిటికల్ కేర్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 29 లక్షల 100 మొక్కలు నాటడం జరిగిందన్నారు.

## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం





నిజామాబాద్, సెప్టెంబర్ 17 : ( విజన్ ఆంధ్ర) భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై, భగవాన్ శ్రీ విశ్వకర్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.నర్సయ్య, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్, విశ్వకర్మ కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మైక్రో ఆర్గానిజమ్స్ డే



ఖమ్మం సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ సూక్ష్మ జీవులు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో సూక్ష్మ జీవుల ప్రాముఖ్యత,మానవ దైనందిన జీవితంలో వాటి ఉపయోగాలు, లాభాలు హానికర ప్రభావాల గురించి ప్రత్యేక అవగాహన కలిగించినట్లు ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.సి.హెచ్. శ్రీనివాస్,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, మైక్రో బయాలజీ విభాగాధిపతి జె.అనితకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్-2025




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : భారత పరిశ్రమల సమాఖ్య గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ-జీబీసీ) భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సదస్సు అయిన 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్‌ను ఈనెల 16 నుంచి 18 వరకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో నిర్వహిస్తోంది. ఇంధన సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను వేగవంతం చేయడం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సమ్మిట్‌లో ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ చైర్మన్, డాన్ఫాస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు రవిచంద్రన్ పురుషోత్తమన్, యూఎన్ఐడిఓ ఉప ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ క్రిస్టియానో పాసిని, 2,500 మందికి పైగా ప్రతినిధులు, 100 మందికి పైగా ప్రముఖ వక్తలు, ప్రభుత్వం, పరిశ్రమ, అంతర్జాతీయ సంస్థలు, విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 100 మందికి పైగా ప్రదర్శనకారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు...



ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం: జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి , జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు బడే నాగజ్యోతి మాట్లాడుతూ మన రాష్ట్రం స్వాభిమానానికి ప్రతీక అయిన ఈ దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించే స్ఫూర్తిగా నిలుస్తుందని ఈ తెలంగాణ నేలపై ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, రైతు బాగోగులు, విద్యార్థుల భవిష్యత్తు, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతాం అని బడే నాగజ్యోతి తెలిపారు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, సార్వభౌమత్వం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం మనందరికీ ఐక్యతా స్ఫూర్తిని మరింత బలపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవిందు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాలెపు శ్రీనివాస్, కొమ్మనబోయిన వేణు, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసిలు సకినాల భవాని, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**అదాలత్ కూడలిలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అదాలత్ కూడలి లో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు, ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఐటీ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం..

వరంగల్ ఎన్ఐటీ కి చేరుకున్న రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పుష్ప గుచ్ఛాలు, మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు.

## స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్,కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిను- పార్లమెంట్ సభ్యులు నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2008 వరకు నిర్వహించనున్న 8వ జాతీయ పోషణ మాస ప్రారంభం, ప్రధానమంత్రి మాతృవందన పథకం ను దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమం లో పాల్గొని, అనంతరం వైద్యారోగ్య క్యాంపులను జిల్లా కేంద్రం లోని యూపీహెచ్సీ లో బుధవారం పార్లమెంట్ సభ్యులు నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎంపి, కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నుండి 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు ఆరోగ్యకరమైన మహిళా, ఆరోగ్యకరమైన కుటుంబం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మహిళలు పాల్గొని అవగాహన కల్పించుకోవాలని దేశవ్యాప్తంగా నిర్వహించబోయే ఈ అభియాన్ ద్వారా భారతదేశ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చేందుకు కృషి చేయబడుతోందని, ఈ కార్యక్రమంలో భాగంగా:

వైద్య ఆరోగ్య శిబిరాలు

8వ జాతీయ పోషణ మాస ప్రారంభం ప్రధానమంత్రి మాతృవందన పథకం క్రింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోడీ ప్రారంభించారు. 15 రోజుల పాటు నిర్వహించే ప్రధాన కార్యక్రమాలు: వైద్య సేవలు: ప్రసూతి వైద్య నిపుణుల ద్వారా సేవలు నేత్ర, చెవి-ముక్కు-గొంతు, దంత, చర్మ మరియు మానసిక వైద్యుల సేవలు , మహిళ %ద% శిశు సంరక్షణ సేవలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,

ప్రత్యేక సేవలు: ఏ.బి.హెచ్.ఏ. కార్డు నమోదు (మునుపు పొందని వారికి), నిక్షయ్ మిత్ర వాలంటీర్ గా నమోదు (క్షయ వ్యాధి సహాయార్థం)


రక్తదానం శిబిరాలు: రక్తపోటు, చక్కెర, రక్తహీనత పరీక్షలు, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, లేబి పరీక్షలు, సికిల్ సెల్ పరీక్షలు కార్డుల పంపిణీ

స్వచ్ఛత - పోషణ - అవగాహన: కిశోర బాలికల కోసం: ఋతుస్రావ శుభ్రతపై అవగాహన, పోషకాహారంపై కౌన్సిలింగ్

ఊబకాయం నివారణ కోసం: 10% చక్కెర వంట నూనె వినియోగాన్ని తగ్గించడం,స్వయం సహాయక బృందాలు, స్థానిక సంస్థల ద్వారా అవగాహన

ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా, ప్రతి కుటుంబం శక్తివంతంగా ఉండేలా చేయడమే ముఖ్య ఉద్దేశమని, అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉపయోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్గొండ స్వచ్ఛత హి సేవా బి పోస్టర్ ఆవిష్కరణచేసిన డిఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి




నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్గొండ :: స్వచ్ఛత హి సేవా పోస్టర్ ( గోడ పత్రిక)ను డి ఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యంగా 17/09/2025 నుండి 02/10/2025 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపట్టాలని. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుధ్య మరియు పరిసరాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ ప్రతి సంవత్సరం లో కనీసం 100 గంటలు ప్రతి వారం లో 2 గంటల పాటు పారిశుధ్య పనులు మరియు పరిసరాల శుభ్రంగా ఉండాలని ప్రతి గ్రామం స్వచ్ఛత నిలయం గా ఉండాలని, అదేవిదంగా రేపటి నుండి నల్గొండ జిల్లాలోనీ అన్ని మండలాలలో, అన్ని గ్రామలలో అక్టోబర్ 2 తేది వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని డి ఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి తెలపడం జరిగింది. ఈరోజు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్గొండ కార్యాలయంలో సెప్టెంబర్ 17 తేదీ పురస్కరించుకొని రెండు రకాల స్వచ్ఛత హి సేవా పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. దీనిలో భాగంగా కార్యాలయంలో పని చేసే ప్రతి ఉద్యోగి ఇంటి పరిసరాల తో పాటు కార్యాలయ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ డి డి ల్ డిఆర్ డి ఓ శ్రవణ్ కుమార్ , డి వి ఓ.సిహెచ్. వేణు గోపాల్ రావు,ఏ ఓ వెంకన్న, md. మొయినుద్దీన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న ప్రాధాన్యత మహిళా శక్తి పథకం పై డి. ఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ అష్ట గంగాధర్ రచించిన పాటను బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్, నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, సీపీ సాయి చైతన్య, పిడి డి ఆర్ డి ఎ సాయ గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,గడుగు గంగాధర్ నూడా చైర్మన్ కేశవేణ, మానాల మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవం



ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం విశ్వకర్మ ఆలయ ప్రాంగణంలో ఎల్కతుర్తి రాజన్న ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు జెండా ఎగురవేసి విశ్వబ్రాహ్మణుని స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఒక హిందూ ఋషి, దైవవాది, కాలజ్ఞాని అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నరసింహ చారి, శ్రీధర్ చారి, మహేష్ చారి, రాజేష్ చారి, హేమంత్ చారి, వీరాచారి, భవన్నారాయణ శ్రీనివాస్ చారి, శంకరాచారి, రమేష్ చారి పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి వినతి

**ముఖ్యమంత్రిని కలిసిన- ఎమ్మెల్యే పాయల్ శంకర్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నిధుల అవసరము పంట నష్టపరిహారం ఏకీకృత పాఠశాల ఏర్పాటు తదితర వాటిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల నియోజకవర్గంలో అనేక రహదారులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుల తో పాటు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలని ఆయన కోరారు నియోజకవర్గంలో 5576 మంది రైతులు 8566 ఎకరాల్లో పంటలు నష్టపోయారని ఆయన వివరించారు అదిలా బాదులో వెనుకబడిన వర్గాలతోపాటు అనేకమంది గిరిజనులు ఉన్న నేపథ్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అవసరమైన స్థల సేకరణ చేపట్టి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ విలీనం

## చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

## వార్షికోత్సవ సభలో బాగం




ఖమ్మం, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని హేమంతరావు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమ్ మొహియుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమర్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్విన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ది పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవంమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

ఎవరు ఏమి చెప్పినా కమ్యూనిస్టుల త్యాగం, పోరాటం లేకుడండా విలీనం జరగలేదన్నారు. మతోన్మాద శక్తులు తమకు సంబంధం లేని తెలంగాణ పోరాటంలో పోరాట చరిత్ర కోసం ప్రాకులాడటం సరైందికాదన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఒకపక్క వ్యవసాయ రంగ సంక్షోభం వట్టిపోయిన ఉద్యోగ, ఉపాధి కల్పనా రంగాలు పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాధం తదితర అంశాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళి అన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లెమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.

రెడ్ షర్ట్ వలంటీర్ల కవాత్ – భారీ ప్రదర్శన

సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబేద్కర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చరిత్ర విభాగాధిపతి డాక్టర్ బి హతీరామ్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎన్.నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మరియు రజాకార్ల ఆకృత్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ బి వినోద్ కుమార్, బి శ్రీనివాస్, డాక్టర్ డి రాజశేఖర్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, డాక్టర్ పి ఉపేందర్, యం వీరు, డాక్టర్ కే సుమలత, యం సంతోష్ కుమార్, డాక్టర్ పి , శ్రీనివాస్, జె రవితేజ, ఓ ఉదయ్ కుమార్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణచివేయడానికి నెహ్రూ కుట్ర పన్నాడు

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**
**తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17**
**ముమ్మాటికి విద్రోహ దినం**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య గారు మాట్లాడుతూ 1942 లో భూ పోరాటం కమ్యూనిస్టు నాయకత్వంలో ప్రారంభం అయ్యిందనీ,రష్యా చైనా విప్లవ గాలులు భారత దేశంలో వీస్తున్న తరుణంలో సాయుధ పోరాటం ఉవ్వెత్తున జరుగుతున్న పరిస్థితి లో ఈ ఉద్యమాన్ని అణచి వేయడానికి నిజాం తో ఒప్పందం చేసుకొని నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్ తో మిలటరీ చర్య చేపట్టారనీ అన్నారు. నిజాం ప్రభువు ను అణచకుండా సాయుధ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టులను ఊచకోత కోశారనీ, మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగింపులు చేశారనీ అన్నారు. కమ్యూనిస్టులను అణచడానికి నెహ్రూ ప్రధాన కారణమానీ , నెహ్రూ సైన్యం తెలంగాణ ప్రజలకు చేసింది ముమ్మాటికి విద్రోహ దినమే అన్నారు. చరిత్రను ముస్లింలు హిందువుల కోట్లాటగా వక్రీకరణ చేస్తున్నారనీ దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య మాట్లాడుతూ తెలంగాణ లో భూమి కోసం పోరటం, కాశీం రజ్వీ ఆగడాలకు వ్యతిరేకంగా, భాష సంస్కృతి పై దాడి, రైతులు కూలీలను చైతన్యం చేసి జమీందారులు భూస్వాములు పెత్తందారులు లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున భూ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు ప్రజలకు పంచి 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశారనీ అన్నారు. నిజాం ప్రభువు కి నెహ్రూకు ఒప్పందాలు జరిగి సర్దార్ వల్లభాయి పటేల్ సైన్యాలు కమ్యూనిస్టులను ఏరివేశారని, కాశీం రజ్వీ నీ పాకిస్తాన్ పోవడానికి ఆనాటి ప్రభుత్వం సహకరించిందనీ అన్నారు, పట్నం పారిపోయిన భూస్వాముల భూములను మళ్ళీ భూస్వాములకు తిరిగి ఇచ్చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం గొప్ప పోరాటం,ప్రజలపై దాడులు జరిగాయి, విముక్తి ప్రాంతం కాకుండా చేశారు,ఆర్ ఎస్ ఎస్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనలేదని కానీ నేడు దేశ భక్తి చూపిస్తుందనీ విమర్శించారు. సాయుధ పోరాట స్ఫూర్తితో రైతంగ ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా అధ్యక్షత వహించారు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సాయిరెడ్డి, గంగాధర్,శివకుమార్,రమేష్, భారతి,గోపాల్, సత్యం, మోహన్,రాజేశ్వర్, సాయి కిరణ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విప్ జిల్లాలో యూరియా పంపిణీ (సరఫరా)లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచాలకట్టలో తీవ్ర మంచినీటి సమస్య

**కాలి బిందెలతో మంచినీటి ట్యాంకు వద్ద**
**నిరసన తెలిపిన గ్రామస్తులు**
**ఓట్ల కోసం నీతులు చెప్తారు ప్రజల సమస్యలను**
**గాలికి వదిలేస్తారు**
**మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే రానున్న**
**స్థానిక ఎన్నికల్లో మా ఓట్లతో తగిన బుద్ధి**
**చెబుతాం మంచాలకట్ట గ్రామస్తులు**



కొల్లాపూర్ సెప్టెంబర్ 17 : (విజన్ ఆంధ్ర) : పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్న, కృష్ణానది తీరా ప్రాంత అడవులను నది జలాశయాన్ని తిలకించడానికి ఇతర ప్రాంతాల నుండి సందర్శకులు సోమశిల, మంచాలకట్ట జటప్రోలు పుష్కర గట్ల వద్దకు వచ్చి వెళ్తుంటారు , అలాంటి మంచాలకట్ట గ్రామంలో దాదాపు కొన్ని రోజుల నుండి తీవ్ర త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బుధవారం గ్రామస్తులు ఖాళీ బిందెలతో మంచినీటి ట్యాంకు వద్దకు వెళ్లి నీళ్లు రాని నల్లాలకు బిందెలను పెట్టి వారి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మంచాలకట్ట గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా తగిన బుద్ధిని చెప్తామని వాళ్లు మంచినీటి ట్యాంకు వద్ద స్లోగాలను పలుకుతూ నినాదాలు చేశారు. అలాగే మంచినీటి శాఖ అధికారులు తక్షణమే మా ప్రధాన సమస్య అయిన మంచినీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను తెలియజేస్తామని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, చిట్టెమ్మ శాంతమ్మ, సరస్వతి, ఈశ్వరమ్మ బొజ్జమ్మ , సుజమ్మ, తిరుపతయ్య, రాజు, గోపి లు పాల్గొన్నారు.

# క్రీడా విజ్ఞానశాస్త్రంలో నూతన ప్రమాణాలు

**-సీఎస్ఎస్హెచ్ కో-ఫౌండర్, పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్**
**-సీఎస్ఎస్హెచ్, ఎస్డీఎఫ్సీ హెల్త్తో అవగాహన ఒప్పందం**




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : క్రీడా రంగంలో అద్భుతమైన, వినూత్న సంస్కృతిని ప్రవేశపెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్హెచ్) కో-ఫౌండర్, పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోపి చంద్ మాట్లాడుతూ ఇందులో భాగంగనే తమ క్లబ్ అధికారిక స్పోర్ట్స్ సైన్స్ భాగస్వామిగా శ్రీనిధి డెక్కన్ ఎఫ్సీ(ఎస్డీఎఫ్సీ) చీఫ్ ఫుట్బాల్ ఆఫీసర్ ఫాబియో ఫెరీరాతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం భారతీయ ఫుట్బాల్ చరిత్రలో క్రీడాకారుల సంక్షేమం, వారి పనితీరును మెరుగు పరచడం, క్రీడా విజ్ఞానశాస్త్రాన్ని ఉపయోగించే అంశంలో నూతన ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఎస్హెచ్ కో-ఫౌండర్, సీఈవో నరేష్ కుమార్ పగిడిమర్రి పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు**
**- జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపామని జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వస్థ నారి, స్వశక్తి పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాట్లను వికారాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. జిల్లా బిజెపి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఎన్నేపల్లి చౌరస్తాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నియోజకవర్గ మండల బూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన భారతదేశం ప్రపంచానికి ఆదర్శం

**- పంచసప్తతిలోకి అడుగిడిన ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు**
**- సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మోదీ నినాదం**
**- దేశ హితమే జీవిత లక్ష్యంగా ఎన్నుకున్న మహానేత మోదీ**
**-కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : పరోపకారాయ ఫలంతి వృక్షః పరోపకారాయ వహంతి నద్యః పరోపకారాయ చరంతి గావః పరోపకారార్థమిదం శరీరమ్. తనకంటూ ఏమి మిగిల్చుకోకుండా ప్రకృతి సహజవనరులు ఏ విధంగా నైతే ఇతరులకు ఉపయోగపడును అదే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఔన్నత్యం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నాడని వికారాబాద్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. భారతదేశ ఆర్థిక అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలోకి అడుగిడిన ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వయం శక్తితో అంచలంచెలుగా ఎదిగి అప్పగించిన పనిని 100% పూర్తి చేయగలిగిన వ్యక్తికి పార్టీలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. నరేంద్ర దామోదరదాస్ మోడీ 1950 సెప్టెంబరు 17న పుణ్యదంపతులైన దామోదర్దాస్ ముల్చన్దాస్ మోడీ, హీరాబెన్ దామోదర్దాస్ లకు జన్మించారని ఆయన చెప్పారు. నరేంద్ర మోడీ ఒక భారతీయ రాజకీయ నాయకుడని ఆయన అన్నారు. హొభారత ప్రధాన మంత్రిహొ2014 నుండి నేటి వరకు నిరాటంకంగా ప్రజాసేవలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మోదీ 2001 నుండి 2014 వరకుహొగుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. ప్రధానమంత్రి పదవికే వన్నె తెచ్చిన ఆదర్శ పురుషుడని ఆయన కొనియాడారు. మచ్చలేని నాయకునిగా ఎదుగుతూ భారత దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనఃఏ స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే ఉత్తములు దేన్ని ఆచరిస్తారో దాన్నే ప్రామాణికంగా తీసుకుని సమస్త లోకం అనుసరిస్తుందనే భావనను మోదీ పుణికి పుచ్చుకున్నారు. ప్రపంచం భారతదేశం వైపు చూసేలా చేసిన ప్రియతమ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ఆయన అన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను.

ఓ మనిషి గొప్పతనం, తాను సాధించిన దాని మీద ఆధారపడి ఉంటుందన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మంత్రంతో సమ్మిళిత అభివృద్ధి, అవినీతి రహిత పాలనను అందిస్తూ మన దేశాన్ని విశ్వగురువుగా తయారుచేస్తున్న మన నాయకుడు నరేంద్రమోదీకి జన్మదినం శుభ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు సదానందరెడ్డి, పార్లమెంట్ కో-కన్వీనర్ అమరేందర్ రెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ మాజీ కౌన్సిలర్ శ్రీదేవి, బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ తప్పనిసరి..

**- రాధిక జైస్వాల్, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల.**

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) సెప్టెంబర్ 17: ప్రతి సంస్థ లోపల ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ని ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ప్రధాన శాఖలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ 'పని సమయాల్లో మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ఉండేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనివేళ మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం-2013 గురించి వివరించారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సూరజ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకటి, గవర్నమెంట్ ప్లీడర్ కళ్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, కోశాధికారి వి ఎం. రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల తీరు సిగ్గుచేటు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్ 17: (విజన్ ఆంధ్ర): సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% “భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న లభించినప్పటికీ, రజకారుల అరాచకాల నుండి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 1948 సెప్టెంబర్ 17న లభించింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో ఆపరేషన్ పోలో విజయవంతమై హైదరాబాద్ రాష్ట్రం ఐదు రోజుల్లోనే భారతదేశంలో విలీనం అయింది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ , మండల అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి , ప్రధాన కార్యదర్శులు ధర్పల్లి బాబురావు, మాలోతు రాజేందర్, రామస్వామి, సీనియర్ నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, రొండ్ల శ్రీనివాస్, దాసరి లింబాద్రి, రంజిత్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌటుపల్లి ప్రభాకర్, బీజేవైఎం అధ్యక్షులు పోతుగంటి మధు, అలాగే వివిధ మోర్చాల నాయకులు తలకట్ల గంగారెడ్డి, కనగందుల గోపి, బుస రాజు, పోతుగంటి సతీష్ , గంగ మురళి, జింక రాజేందర్, అరిగెల రమేష్ ,వావిలాల అజయ్ కుమార్, మారుతి, సూరినీడ గోపి, శ్రావణ్ రెడ్డి, కామాని కిరణ్, న్యాలకంటి సాదు, మాధ రాజేందర్, బడాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి....



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): నర్సాపూర్ జీ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో “స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్” కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, అవగాహన కల్పన కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, రోగుల అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, సూపరిండెంట్ గోపాల్ సింగ్, డా. ప్రమోద్ చంద్ర రెడ్డి, వైద్యాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): బుధవారం జిల్లా కేంద్రంలోని అర్సపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ పశువైద్య శిబిరంలో (36) పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. (42) దూడలలో నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. (3) పశువులలో కృత్రిమ గర్భధారణ (48) పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది. మొత్తం(129) పశువులకు చికిత్స చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బాబురావు కాందారే, జిల్లా పశు వైద్య ఆసుపత్రి డాక్టర్ హనుమంత్ రెడ్డి, అర్సపల్లి సబ్ సెంటర్ కే రమేష్ వి ఎల్ ఓ. శ్రీనివాస్, ఎల్ ఎస్ ఏ. నరేష్, వి ఏ. సిబ్బంది జావిద్. అష్రాఫ్. సబేరా బేగం. గోపాల మిత్రులు యూసుఫ్. ట్రైనీ డాక్టర్లు రమేష్. మనోజ్. అర్చన. సాయి శ్రీ. గ్రామ పెద్దలు ముచ్కూర్ నవీన్ కౌన్సిలర్ రాజశేఖర్ విడిసి చైర్మన్ చేగంటి గంగాధర్. అసలు అబ్బన్న. దండు తిరుపతి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు 'జాబిలమ్మ జాణ' ఎంపిక

**-'జాబిలమ్మ జాణ' గీత రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు వెల్లడి**



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ ఆధ్వర్యంలో రూపొందించిన 'జాబిలమ్మ జాణ' వీడియో పాట పుణెలోని జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి(ఎన్. ఎఫ్.డీ.సీ) ఆధ్వర్యంలో జరగనున్న ముంబా అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపికైందని గీత రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు బుధవారం బషీర్ బాగ్ లో మీడియాకు తెలిపారు. ఈ నెల 25న పుణెలోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆడిటోరియంలో ఈ గీతాన్ని ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ వీడియోలో వంశీకృష్ణ, యమునా తారక్ నటించగా, చక్రి సిద్ధు నృత్యరీతులు సమకూర్చారని పేర్కొన్నారు. తనీష్ ముత్తింటి దర్శకత్వంలో నీరజ్ పిల్లి ఛాయా గ్రహణం, ఎడిటింగ్ చేసారన్నారు. తాము రచించిన పాట అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపిక కావడం యూనిట్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు టెక్నీషియన్స్, నటీనటులను అభినందించారు.

**మీరు విలీనం చేసుకున్న ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడరు**
**కాళేశ్వరం అవినీతిపై మాట్లాడనివారు కడియం గురించి మాట్లాడుతున్నారు**
**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : కాళేశ్వరం అవినీతి పై మాట్లాడని బీఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి పార్టీ మార్పు గురించి మాట్లాడుతున్నారని, కాళేశ్వరం అవినీతిపై ఇప్పటికీ వారు ప్రజలకు సమాధానం చెప్పలేదని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు,శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజు తో కలిసి మీడియాతో మాట్లాడారు. నాడు బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఆకాంక్షతో కొందరు కాంగ్రెస్ తో కలిసి నడుస్తున్నారన్నారు. తమ హయాంలో కట్టిన ఏళ్లనాటి ప్రాజెక్టులు చెక్కుచెదరలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం తాము కృషి చేస్తుంటే మీరు ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడంలో బీఆర్ఎస్ నేతలు ఘనులన్నారు. నాడు డిప్యూటీ సీఎంగా ఉన్న డాక్టర్ రాజయ్యని పక్కనపెట్టి కడియం కి టికెట్ ఎందుకు ఇచ్చారో చెప్పాలన్నారు. రాజయ్య కి టికెట్ ఇవ్వకపోతే మాట్లాడని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కడం సిగ్గుచేటన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజవర్గ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి చేపట్టారన్నారు. ఎన్నికలు వచ్చినా,రాకపోయినా ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన తరువాత బీఆర్ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేశారన్నారు.

దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు రాజీనామా చేయించి ఎన్నికల్లో గెలవాలన్నారు. తమ ప్రభుత్వంపై ప్రత్యక్షంగా పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్న మీరు విమర్శించి దిగజారవద్దన్నారు. బీఆర్ఎస్ నేతలకు దమ్ము ఉంటే మీ పార్టీ నాయకురాలు కవిత అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ విద్యార్థుల బలిదానాల మీద పదవులు పొందిన నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు పక్కన పెట్టినా కూడా సిగ్గులేకుండా ఇంకా అధికార మోహం కోసం తిప్పలు పడుతున్నారన్నారు.

మూతి మీద మీసం లేని మీరు సీఎం రేవంత్ రెడ్డి మొగతనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజలంతా గమనించాలని, సొంత పార్టీలో సమవుజ్జీ లేని వీళ్ళు మన ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టేనని అన్నారు. నాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల రామక్రిష్ణ, పి. వెంకట్రామ్ రెడ్డి,లక్ష్మారెడ్డి,టి.విద్యాసాగర్,వెంకట్, రహీమున్నీసా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): సిరికొండ మండల కేంద్రంలో విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ముందుగా మోడీ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిరికొండ వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ, “భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచానికి విశ్వ గురువుగా నిలిచింది. కాంగ్రెస్ 70 ఏళ్లలో చేయలేకపోయిన అభివృద్ధిని మోడీ కేవలం 10 ఏళ్లలోనే సాధించారు” అని పేర్కొన్నారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా సిరికొండ మండల నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ , మండల అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి , ప్రధాన కార్యదర్శులు ధర్పల్లి బాబురావు, మాలోతు రాజేందర్, రామస్వామి, సీనియర్ నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, రొండ్ల శ్రీనివాస్, దాసరి లింబాద్రి, రంజిత్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌటుపల్లి ప్రభాకర్, బీజేవైఎం అధ్యక్షులు పోతుగంటి మధు, అలాగే వివిధ మోర్చాల నాయకులు తలకట్ల గంగారెడ్డి, కనగందుల గోపి, బుస రాజు, పోతుగంటి సతీష్ , గంగ మురళి, జింక రాజేందర్, అరిగెల రమేష్ ,వావిలాల అజయ్ కుమార్, మారుతి, సూరినీడ గోపి, శ్రావణ్ రెడ్డి, కామాని కిరణ్, న్యాలకంటి సాదు, మాధ రాజేందర్, బడాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవం

**- విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం**
**- శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అధ్యక్షుడు టి సురేందర్ బాబు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : విశ్వకర్మ యజ్ఞ పర్వదినాన్ని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో నిర్వహించామని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అధ్యక్షుడు టి సురేందర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమ వివరణ ఉదయం 6:00 గంటలకు సుప్రభాత సేవ, తదుపరి స్వామివారికి పంచామృత అభిషేకము, అలంకరణ విశ్వకర్మ భగవానుడి పతాక ఆవిష్కరణ. రుద్రాభిషేకం పంచ బ్రాహ్మల పూజ మండపారాధన విశ్వకర్మ భగవానుడి యజ్ఞం జయాది హోమం పూర్ణాహుతి విశ్వకర్మ భగవానుడి ఊరేగింపు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. భక్తులందరూ సతి సమేతంగా దేవాలయానికి విచ్చేసి ఆ స్వామివారి యజ్ఞ మహోత్సవానికి ఊరేగింపులో శోభాయమానంగా పాల్గొన్నారు.

## ఘనంగా 76వ తెలంగాణ విమోచన దినోత్సవం..!



కాప్రా/సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి):తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండా ఎగరవేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు చర్మ గీతం పాడి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.. కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు ను పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో సేవాపక్షం 2025 కన్వీనర్ నాలాచెర్ల జనార్ధన్, కో కన్వీనర్లు నాగమణి, సంపత్ ల పర్యవేక్షణలో బుధవారం కుషాయిగూడ బస్ స్టాప్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి. ఎస్.ఎస్. ప్రభాకర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జిహెచ్ఎంసి సఫాయి కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేశారు. రక్తదాన శిబిరంలో 75 మంది నరేంద్ర మోడీ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు కాసుల సురేందర్ గౌడ్, గణేష్ ముదిరాజ్, ఆర్ వెంకటేశ్వర్లు(వెంకులు), ఆనంద్ గౌడ్, నాదం, హరినాయక్, లక్ష్మీనారాయణ, రమేష్ చౌదరి, బ్రహ్మచారి, దయానంద్, పిట్టల రాజు, గణేష్ గౌడ్, సహదేవ్ గౌడ్, రాంబాబు, అప్పి, బండారి అనిల్, వివేక్, శ్రీకాంత్, కళావతి, శంకర్ వంశరాజ్, రాజేష్ వంశరాజ్, రామకృష్ణ, ఆర్కే, యాదయ్య, సిహెచ్ లక్ష్మణ్, శ్రీశైలం, గొల్ల శ్రీను ముదిరాజ్, పిట్టల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా మండల తహసీల్దార్ ఆఫీసులో జాతీయ పతాకావిష్కరన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్



కాప్రా/సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాప్రా మండల కార్యాలయంలో జరిగిన జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన కాప్రా తహసిల్దార్ సుచరిత. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ – ముందుగా రాష్ట్ర ప్రజలందరికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిరంకుశ నిజాం ప్రభుత్వ కబంద హస్తాల నుండి విముక్తి పొంది భారత ప్రభుత్వంలో భాగమై స్వేచ్ఛ పొందిన సందర్భంగా మనం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భూస్వామ్య, జాగిర్దార్, దొరల దురహంకార పాలనకు నిజాం రాజు రజాకార్ సైన్య మరణకాండకు వ్యతిరేకంగా అప్పటి జాతీయ కాంగ్రెస్ పాలనలో స్వతంత్ర భారత హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి నిజాం రాజ్యాన్ని భారత్ లో విలీనం చేసి తెలంగాణ ప్రజలను విముక్తి ప్రసాదించిందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**- కేజీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం**
**- వేంకటేశ్వరాలయంలో బీజేపీ శ్రేణుల పూజలు**



చేవెళ్ల,సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా చేవెళ్లలో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేర్‌రెడ్డి మాట్లాడుతూ... మోదీ ప్రధాని అయిన తర్వాతే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశం అని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమవుతుందన్నారు. మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, శ్రీకాంత్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు పత్తి సత్యనారాయణ, కుమార్, బీజేవైఎం నేతలుహొతదితరులు పాల్గొన్నారు.

– వేంటేశ్వరాలయంలో పూజలు..

ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలోని వేంటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశానికి ప్రధాని నరేంద్రమోడీ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణలో యువత కీలకపాత్ర వహించాలి

**- ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డి పిలుపు**
**- అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జాగృతి శిబిరం**




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : భవిష్యత్ తరాల మనుగడ కోసం ఓజోన్ పొరను కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో యువత కీలకపాత్ర వహించాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి, ఓయూ పర్యావరణ విజ్ఞాన శాఖ సీనియర్ అసిస్టెంట్ ప్రొ.డా.సాయ్యాద అజిమోనిస్సా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ.బి.రాజేంద్ర కుమార్, అమెరికా చికాగో నుండి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్ లతో కలసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ్ ముదిరాజ్ గత 25 ఏళ్లుగా చేస్తున్న కార్యక్రమాలను ఒక సందేశం ద్వారా వివరించారు. సంస్థ కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, టీ.నవీన్ చందర్ రాజు, డా.వి.రాఘవేందర్, వినాయక కుమార్, డా.ఎన్.గిరిధర్, సి.ఎల్.రమేష్ కుమార్, డా.కె.శ్రీనివాస్ రెడ్డి, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జన్నారం, సెప్టెంబర్ 17 (విజన్ అంధ్ర) : ప్రజాపాల న దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా ని ర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను సారం బుధవారంరోజున జన్నారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలతో పాటు మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీ ల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం లో ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గొల్లపల్లి అనూష అదేవిధంగా అగ్నిమాపక కేంద్రం లో ఫైర్ అధికారి శ్రీనివాస్, పోనకల్ గ్రామపంచాయ తీ కార్యాలయంలో కార్యదర్శి రాహుల్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ, రాష్ట్ర గీతలపాన చేశారు.

# కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు ప్రజాకంఠక పాలన

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(విజన్ఆంధ్ర ):బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని బుధవారం రోజున నిర్వహించారు. మొదట భరత మాత చిత్రపటానికి కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పూలమాల వేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర సభ్యులు, సీనియర్ న్యాయవాది తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్ పూలమాల వేశారు. అనంతరం జాతీయ జెండాను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..నాడు సాయుధ రైతాంగ, తెలంగాణ తొలి, మలిదశ అమర వీరులందరకీ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసేందుకు కేసీఆర్ గారు 14 ఏండ్ల పోరాటం చేశారు. ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణను సాధించారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు . ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించారు .ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, మరెన్నో వినూత్న సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుంది. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు ప్రజావ్యతిరేక పాలన కాంగ్రెస్ పాలన నియంత పాలన, నియంతృత్వ



పాలన 20 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. 420 హామీలు, 6 గ్యారెంటీలు ఎన్నికల్లో హామీగా ఇచ్చి కాంగ్రెస్ వాటి అమలును మరిచింది. ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయడం లేదు. ప్రజా సంఘాలు కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వకపోవడం కూడా ప్రజాపాలననా..? ప్రజల తరఫున వారి హక్కుల కోసం పోరాడితే అక్రమ కేసులు పెట్టడం ప్రజాపాలననా..?
హామీలు ఇచ్చి వాటి అమలు మర్చడం ప్రజాపాలననా...? సమాజంలోని ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయని ప్రభుత్వం... వారు చేస్తున్నది ప్రజా పాలననా...? రాజకీయంగా మైనారిటీ వర్గాలను మోసం చేయడం ప్రజాపాలననా...? అన్నదాతలను ఆగం చేయడం, యూరియా అందించకపోవడం, రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం ప్రజా పాలననా..? విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించకపోవడం ప్రజాపాలననా...? తెలంగాణ ప్రజలకు వైద్యం అందకపోవడం, ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం ప్రజా పాలన అవుతుందా..? నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోవడం కూడా ప్రజా పాలన అవుతుందా..? రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ప్రజా పాలననా..? ఉద్యోగ అభ్యర్థులు కష్టపడి పరీక్షలు రాస్తే ఉద్యోగాలు అమ్ముకోవడం ప్రజా పాలననా..?
రైతు ఆత్మహత్యలు, ఆటో కార్మికుల ఆత్మహత్యలు ప్రజా పాలననా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, తండమల్ల వేణు, కుసుమ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నయీమొద్దీన్, సీనియర్ నాయకులు నరెడ్ల శ్రీధర్, గనిపాక విజయ్, బండి రజినీకుమార్, రవీందర్ రావు, సదాంత్, కనకరాజు, చందర్, దూలం వెంకన్న, సోని, మహమూద్, ఖలీల్, శ్రీనివాస్, విక్రమ్, మూటిక రాజు, సర్దార్, వేణు, చాగంటి రమేష్, గౌస్ ఖాన్, మహేందర్, కోటేశ్వర్, విజయ్ రెడ్డి, ఇస్మాయిల్, బచ్చు అనిల్ కుమార్, బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి , స్నేహిత్, సందీప్, సంపత్ రెడ్డి, సారిక, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో దసరా ఏర్పాట్లపై మంత్రివర్గ సమీక్షకు సన్నాహాలు



ఇంద్రకీలాద్రి 17 సెప్టెంబర్ 2025 విజయవాడ: దేవదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్, దుర్గగుడి ఈవో శ్రీ వి.కె. శీనా నాయక్‌తో కలిసి దసరా ఉత్సవాల ఆహ్వానం శ్రీయుత దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం కొనసాగుతున్న ఏర్పాట్ల పురోగతిని వివరించారు. ఏర్పాట్ల సమీక్ష: ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్ల పురోగతిని వారు మంత్రి వర్యులు వారికి శ్రీయుత ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండోమెంట్స్ శ్రీ హరి జవహర్ లాల్ సినియర్ ఐ. ఏ. యస్ వారి సమక్షములో అన్ని విషయములు వివరించినారు. 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించి భక్తుల వసతులు, భద్రత, రవాణా వంటి విషయాలపై జరుగుతున్న పనులను తెలిపారు. మంత్రుల బృందం సమీక్షకు ముందే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడానికి దేవస్థానం అధికారులు వేగంగా పనిచేస్తున్నారని వివరించారు. ఈ సమీక్ష తర్వాత దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన తుది నిర్ణయాలు తీసుకుంటారు.

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17,(విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్,జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్,శ్రీను,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి,ఆర్డీఓ రామచందర్ నాయక్, అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులర్పించి జాతీయ పతాకావిష్కరణ చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 17 సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి కూడా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు కలెక్టర్లు, అమరేందర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చూసినందుకు కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తా ?



ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం :సీతక్క తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు ల చావుకు కారణమైన దళారుల నుండి రైతులకు నష్టపరిహారం అందివ్వడం ములుగు జిల్లా కలెక్టర్ చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ఇటీవల నరసింహమూర్తి కేటీఆర్ సమక్షంలోనే కలెక్టర్ ను అవమానించినట్లు మాట్లాడుతుంటే కేటీఆర్ స్పందించకపోవడం దురదృష్ట కరం అన్నారు. నరసింహమూర్తి తన యావదాస్తి అమ్మి అయినా సరే బి ఆర్ ఎస్ గవర్నమెంట్ వస్తే కలెక్టర్ ను రాష్ట్రంలో లేకుండా చేస్తా అనడం సబబేనా ? అని విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై పిఏసి చైర్మెన్ కు వినతి పత్రం



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ): మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పిఏసి చైర్మన్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని, అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ నగర్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ లో త్వరలోనే పర్యటిస్తానని,త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే అవసరమున్న చోట రోడ్లను,UGD పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పిఏసి చైర్మన్ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని PAC చైర్మన్ గాంధీ గారు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , సాంబశివరావు,అంకారావు, అబ్దుల్ రహమాన్, రాములు యాదవ్, సత్యం, భుజంగం,అప్పలరాజు, ముక్తార్, నర్సింహ,కృష్ణ యాదవ్, రవి, భాస్కర్, మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాల వారీగా, పాఠశాల సముదాయాల వారీగా, పాఠశాలల వారీగా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ అంశం పై క్లుప్తంగా క్షేత్రస్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబధిత అధికారులను వారి పనితీరు పై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆగస్టు నెల సగటు విద్యార్థుల హాజరు నివేదికలు: టాప్ 5 పాఠశాలలు, అట్టడుగు 5 పాఠశాలలు. పాఠశాల కాంప్లెక్స్ వారీగా: డీఎస్సీ – ఎఫ్ ఆర్ ఎస్. నమోదు కాని విద్యార్థులు, రిజిస్టర్ కాని సిబ్బంది నివేదిక, ఆధార్ ధృవీకరణ స్థితి, ఆపార్ ఐడి జనరేషన్ నివేదిక., కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల పాఠశాల సందర్శన నివేదికలు, ప్రీ–ప్రైమరీ పాఠశాలలు అభివృద్ధిపై సమీక్ష., పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) నివేదికలు:
అలాగే జూలై, ఆగస్టు నెలల వరకు, కాంప్లెక్స్ వారీగా, మండలాల వారీగా,టాప్ 5, అత్యల్ప 5 పాఠశాలలు.
పాఠశాలల వారీగా: యన్. టి పుస్తకాలు, యూనిఫాంల ఆన్‌లైన్ పంపిణీ స్థితి., ఎఫ్ ఎల్ ఎన్ – ఆక్సిల్ కార్యక్రమాల అమలుపై సమీక్ష., ఈజీఎస్ వర్క్, నర్తి గార్డెన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, రూఫ్‌టాప్ రేన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు. సమగ్ర శిక్షా అభియాన్ కింద: మంజూరైన గ్రాంట్లు వినియోగం, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, ఏ.ఏ.పి. సి పనుల పురోగతి పై దాదాపు 4 గంటలకు పైగా సమావేశం నిర్వహించి సమీక్ష సమయంలో ముఖ్య సూచనలు, మార్గనిర్దేశనలు చేశారు. విద్యార్థుల హాజరు మెరుగుపర్చడంలో పాఠశాలల పాలన పట్ల ఆవశ్యక చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు . అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యం లో స్వచ్చతా హి సేవ స్వచ్ఛోత్సవ్ స్వచ్చతా హి సేవ పక్షోత్సవాలు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు నిర్వహించనున్న పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్టర్ సలోని, మండల స్థాయి అధికారులు, పాఠశాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం నిర్వహించిన జిల్లా బిజెపి శ్రేణులు

ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ జిల్లా ఆద్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా జిల్లా కన్వీనర్ నగరపు రమేష్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ములుగు జిల్లా కేంద్రంలోని హోటల్ రాయల్ ప్లాజా నందు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు,జాతీయ కౌన్సిల్ మెంబర్ మార్తినేని ధర్మారావు ,జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పాల్గొనడం జరిగింది. సెప్టెంబర్ 17వ తారీఖు మొదలుకొని అక్టోబర్ 2 వ తారీఖు మహాత్మా గాంధీ జన్మదిన వరకు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. అతి సాధారణ కుటుంబం నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన దేశానికి ప్రధానిగా ఎదిగిన నరేంద్ర మోడీ జీవితం రాబోయే తరాలకు స్ఫూర్తి అని అన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శీలమంతుల రవీంద్ర చారి, జాడి వెంకట్,రాష్ట్ర నాయకులు భూక్యా రాజునాయక్, కొత్త సురేందర్,భూక్యా




జవహర్ లాల్, కార్యక్రమకు కన్వీనర్లు గుగులోత్ స్వరూప,కత్తి హరీష్, కొత్త సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అల్లే శోబన్,జీనుకల కృష్ణారావు, భర్తపురం నరేష్,జిల్లా కార్యదర్శి మండల లవణ్ కుమార్,మండల అధ్యక్షులు రాయించి నాగరాజు, పైడాకుల మల్లేష్, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి,గాదం కుమార్ స్వామి, కారుపోతుల యాదగిరి గౌడ్, దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి,దొంతి రెడ్డి రవిరెడ్డి,అంజిరెడ్డి,తక్కలపల్లి రవీందర్ రావు,వైదుగుల తిరుపతి రెడ్డి, జిల్లా సాయి మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్ లు ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేత పై వెనక్కి తగ్గాలి

### ఆరోగ్య శ్రీ నిలివివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
### మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల పెంచడంతోపాటు గడిచిన 21 నెలలలో రాష్ట్ర వ్యాప్తంగా 1779 కోట్ల రూపాయలను ఆరోగ్య శ్రీ కింద ప్రైవేట్ హాస్పిటల్ లకు ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికి పైగా పెంచింది. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్య శ్రీ లో చేర్చి పేదలకు ఇబ్బందులు లేకుండా మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చింది. కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా 487.29 కోట్ల రూపాయలు పేదలకు ప్రభుత్వం ఖర్చు



చేస్తుంది. 2014–23 నవంబర్ వరకు సగటున నెలకు 57 కోట్ల రూపాయలు హాస్పిటల్ లకు చెల్లించగా 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్ వరకు సగటున 75 కోట్లు ప్రభుత్వం చెల్లించింది..మా మంత్రి దామోదర రాజనర్సింహ గారు ప్రైవేట్ హాస్పిటల్యాజ మాన్యాలతో ఎప్పటికప్పుడుసంప్రదింపులుజరుపుతున్నారు. ఇప్పటికే రెండు రోజుల్లోనే 100 కోట్లు ప్రైవేట్ హాస్పిటల్ లకు విడుదల చేశారు... ఆ డబ్బులు హాస్పిటల్ ఖాతాలో జమ అయ్యాయి. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృశ్య హాస్పిటల్ యాజమాన్యాలు అర్థంచేసుకోవాలి..హాస్పిటల్ యాజమాన్యాలు మానవీయ కోణంలో వెంటనే ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి .

## మహేంద్ర రావత్ కు విశ్వేశ్వరయ్య మెమోరియల్ అవార్డులను ప్రధానం







హైదరాబాద్ సెప్టెంబర్ 2025 ( ఆకెళ్ళ. విశ్వనాధ్) : సాంస్కృతిక సంస్థ మెగాసిటీ నవకళా వేదిక ఆధ్వర్యంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165 జయంతి వేడుకలను పురస్కరించు కుని ఇంజనీరింగ్ రంగం ఎంతో ఉన్నత సేవలు అందిస్తూ, పేరు ప్రఖ్యాతలు సంపాదించిన పలువురు ఇంజనీర్లను ఎంపిక చేసి వారికి విశ్వేశ్వరయ్య మెమోరియల్ అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్, హర్యానా, బండారు దత్తాత్రేయ, గౌరవ అతిథిగా జనరల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ముంబై, వేంకటే శ్వరులు ఏసురాది, ప్రత్యేక ఆహ్వానితులుగా న్యాయవాది మిర్యాలగూడ సి హెచ్. రఘురామారావు, సేల్స్ సపోర్ట్ మేనేజర్, శ్రీ నిధి సెక్యూర్ ప్రింట్ ప్రై. లిమిటెడ్, కంజర్ల ఈశ్వర్ చారి పాల్గొని ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిఎస్ ఎన్ ఎల్ సీనియర్ జనరల్ మేనేజర్ మహేంద్ర బి రావత్ కు అతిథులు విశ్వేశ్వరయ్య మెమోరియల్ అవార్డులను అందజేసిన ఘనంగా సత్కరించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఎన్నో ప్రజా ఉపకార, సేవా కార్యక్రమాలను సంస్థకు, సామాన్య లకు అందినన్తా ఎంతో పేరు నంపాదించుకున్న మహేంద్ర బి.రావత్ ను అతిథులు ఈ సంధర్భంగా ప్రశంశించి కొనిఆడారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17,(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ కార్యాలయాల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం తోపాటు సివిఆర్ భవన్లో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో అమరుల పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు చేరువవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్,సుధాకర్, సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్,మనోహర్ గౌడ్,వకీల్ సంతోష్,కోట్ల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మహేష్,బోయ శరణప్ప,పోషల్ రాజేష్ బోయ రమేష్,వెంకు గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి,పట్టణ మహిళా అధ్యక్షురాలు శారదా శివకుమార్,పల్ల అనిల్, యూసుఫ్ తాజ్,కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జెడ్పీ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా అఖిల్ భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ శాఖ, ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రపథన నిలిపిన భారత ప్రధాన నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది అని తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని తెలుపుతూ నిర్వాహకులను అభినందించారు రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,అభిషేక్, సుమన్, ఆదేశ్, అభిషేక్, విశాల్, సుభాష్, విమల్ , రాహుల్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలను కూడా స్వీకరించాలి

## – శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి



వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద



వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం...

### కార్పోరేషన్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతకావిష్కరణ




బోడుప్పల్,సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం బోడుప్పల్ నగర పాలక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎ. శైలజా ఆద్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎస్. పంకజ జాతీయ పతకావిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం అధికారులు పర్యావరణ పరిరక్షణ,శుభ్రత,ప్రజా సేవల మెరుగుదలకు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజల అవసరాలు, సమస్యలు అర్థం చేసుకొని సమయాను కూలంగా పరిష్కరించడమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇలాంటి దినోత్సవాలు ప్రజా పాలనలో పారదర్శకతకు, సమర్థతకు గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజా పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు చేరువ కావాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రావు,మేనేజర్ ప్రవీణ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎన్.రెడ్డి,వార్డ్ ఆఫీసర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మాకు ఎవరూ సాటిరారు

**ప్రజాభిమానంలో మాకెవరూ పోటీలేరు**

**గచ్చిబౌలి డివిజన్ లో బీజేపీ పార్టీకి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ**

**అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్,బీఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల రాజీవ్ నగర్ చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు, మునిఅప్ప, ముత్తు, నరసింహ, జాన్, ఇవాన్, దేవ, ప్రకాశ్, గోపి, సంజు, శంకర్, చిన్న, ఆర్లు, ఇమాన్, కాలెప్ప గార్లు గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు. వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా



గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కునే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురుగ , నరసింహ, తిరుపతి,స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుదవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనం ను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు. ఈ ఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ అభివృద్ధి పనులలో ప్రోటోకాల్ పాటించాలి

**బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**

**కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**అన్ని పార్టీలు సమానమే ..మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ**

బోడుప్పల్, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగే కార్యక్రమాలకు కమిషనర్ ప్రోటోకాల్ ను పాటించాలని బోడుప్పల్ నగర బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఏ శైలజకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాల నిర్వహణపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా నిధులతో జరిగే కార్పొరేషన్ వేదికలు ఒక్క పార్టీకి చెందవు. ప్రజలందరికీ చెందినవి. అయినా కాంగ్రెస్ నేతలకే వేదికలు సిద్ధం చేస్తూ మిగిలిన పార్టీలను పక్కన పెట్టడం తగదన్నారు. కార్పొరేషన్ అధికారిక కార్యకలాపాలు తటస్థంగా ఉండాలి. ఏకపక్షంగా కాంగ్రెస్‌కు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఇప్పటికైనా అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే



కార్పొరేషన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసేందుకు టౌన్ ప్లాన్ టిపిఎస్ కావ్యకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా అందుబాటులోకి రావడం లేదన్నారు. దీంతో కార్పొరేషన్ కు రావలసిన ఆదాయం గండిపడుతుందన్నారు. అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటపల్లి రామచంద్రారెడ్డి ,కొత్త చక్రపాణి గౌడ్,చంటి శ్రీనివాస్,కామగళ్ల నర్సింహ్మ,బందారపు శ్రీదర్ గౌడ్,రాసాల మహేష్ యాదవ్,సురేందర్ రెడ్డి,అబ్దుల్ అలీం,తాల్క శత్రజ్ఞ,ఎల్లగోని శ్రీహరి గౌడ్,పల్సం సోమన్న గౌడ్,యువజన నాయకులు సామల మనోహర్ రెడ్డి, ఉప్పరి విజయ్,చినింగళ్ళ శ్రీకాంత్,చినింగళ్ళ వినయ్,జనిగె శివ, నర్సింగ్ నాయక్,తాడూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీలు సమానమే ..మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ..

అన్ని పార్టీలను సమానంగా ఆహ్వానించడం మా విధానం. కాంగ్రెస్‌కే ప్రాధాన్యం ఇస్తున్నామని వచ్చిన ఆరోపణలు వాస్తవం కావు. అభివృద్ధి పనులలో ఇందిరమ్మ కమిటీలను మాత్రమే సమాచారం ఇస్తున్నామన్నారు. ఎవరినీ పక్కన పెట్టే ఉద్దేశ్యం మాకు లేదని కమిషనర్ స్పష్టం చేశారు.

# విశ్వకర్మ జీవిత చరిత్ర భావితరాలకు తెలవాలి

## సిద్దిపేట కలెక్టరేట్లో మంత్రిపొన్నం ప్రభాకర్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర): విశ్వకర్మ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో శ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ హైమవతి అడిషనల్,కలెక్టర్ గరిమ అగర్వాల్, సీపీ అనురాధ , బీసీ సంక్షేమ శాఖ అధికారులు .మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికిఆది పితామహుడిగా భావించబడతారు.ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైంది .విశ్వకర్మ మహర్షి నిర్మించిన అద్భుతాలు ఎన్నో మనం శ్రుతి, స్మృతి, పురాణాల్లో చదువుతాం. ఆయన ద్వారకా నగరాన్ని, ఇంద్రప్రస్థాన్ని,లంకానగరాన్ని,పుష్పకవిమానాన్ని నిర్మించారుఅని గ్రంథాలు తెలుపుతున్నాయి. ఇది ఆయన శిల్పకళా ప్రతిభకు నిదర్శనం కూలీలు, శిల్పులు, ఇంజనీర్లు, కార్మికులు, కర్మకారులు అందరూ ఈ రోజు తమ పనిముట్లు, యంత్రాలను పూజిస్తారు, ఎందుకంటే ఆ పరికరాలు మన జీవనోపాధికి, సమాజ అభివృద్ధికి మూలాధారం ఈ రోజు మనం కేవలం ఉత్సవం జరుపుకోవడమే కాకుండా, విశ్వకర్మ మహర్షి బోధించిన శ్రమకు గౌరవం, కర్మకుప్రాధాన్యం,నైపుణ్యానికి విలువ అనే సందేశాన్ని



మన జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలిప్రతి పని చిన్నది పెద్దది అని చూడకుండా, కష్టపడి, నిజాయితీతో పనిచేస్తేనే మనజీవితం సార్థకమవుతుంది. అందువల్ల ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దాం

విశ్వకర్మ జయంతి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రాష్ట్ర వ్యక్తంగా గణంగా జరుపుకుంటున్నాం. ఆయన చరిత్ర భవిషత్ తరాలకి తెలవాలి.

## యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ –17: బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, బీసీ కుల సంఘాల నాయకులు జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు గా ఉన్నారని మన భవిష్యత్తు తరాలు వారు



ఇలాంటి మహనీయుల గురించి తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు 1000/- జరిమానా

**జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు, శిక్షలతోనే సమాజంలో మార్పు,**

**నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) సెప్టెంబర్ 17: హత్యకు కారణమైన నిందుతుడికి జీవిత ఖైదు, 1000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి నీరజ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. వివరాల మేరకు..జూలపెల్లి మండలం తెలీకుంటకు చెందిన మరిపెల్లి రాజయ్య అనే వ్యక్తి వేములవాడశివారులో మామిడితోటలో తోటకాపరిగా పని చేసుకుంటూన్నాడు,అతనితో పాటు మంత్రి ఆనందం చింతల్ ఠాణా కూడా తోటలో తోటకాపరిగా పనిచేస్తున్నాడు,పని విషయంలో రాజయ్య ఆనందం మధ్య ఎప్పుడు గొడవ జరిగేది, తోటపని మరియు వంటపని రాజయ్య ఒక్కడే చేసేవాడు, ఇట్టి విషయంలో రాజయ్య ఆనందంను తిట్టేవాడు,రాజయ్య తిడుతున్న విషయం ఆనందం మనుసులో పెట్టుకొని రాజయ్యను చంపాలానే ఉద్దేశ్యంతో తేదీ 29/04/2024 రోజున రాత్రి రాజయ్య రూమ్ బయట తింటున్న సమయంలో ఆనందం అప్పటికే రెడీగా పెట్టికున్న ఇనుపపారాతో రాజయ్య తల పై భాది చంపాడు. ఈకేసులో రాజయ్య కొడుకు అయినటువంటి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడు రిమాండ్ కు



పంపించడం జరిగింది. తరువాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఆనందంకి జీవిత ఖైదీతో పాటు1000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన విచారణ అధికారి సీఐ వీరప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభినందించారు.

## కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి ఆయా పాఠశాలలు,ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీ బి వి లు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అఫ్లిఏషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గడిచిన 3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని, అందువలన అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ,అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరు శాతం పేస్ రికగ్నిషన్ సిస్టం కవరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యు డైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్ లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలని, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తాను కేజీబీవీలు, ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లా ఇంటర్మీడియట్ వైద్యాధికారి దస్రు నాయక్, డీఈవో భిక్షపతి ,ఆర్సిఓ స్వప్న, బలరాం, తదితరులు మాట్లాడారు. కాగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు .

# ఎస్పీ కార్యాలయంలో పాలన దినోత్సవం వేడుకలు

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి )సెప్టెంబర్ 17: తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రియల్టర్ల చేతిలో రిజర్వాయర్ భూమి

- అక్రమంగా మట్టి తవ్వకం
- 10 ఎకరాల్లో చెట్ల నరికివేత
- మాయమైన సహజ సిద్ధమైన గుట్ట
- పొంచి ఉన్న ప్రమాదం
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం





జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏకంగా ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టారు. అధికారులకు ముడుపులిచ్చి నిషేధిత జాబితాలో ఉన్న భూములను సైతం విడిపించి, ఆర్ఎస్ఆర్ సైతం పెంచి వాటిని హైదరాబాదు వాసులకు అమ్మేసి ఎంచక్కా కాసులు సంపాదించి ఎంజాయ్ చేస్తున్నారు. ఇది ఎక్కడో కాదు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ ఆనకట్టకు అనుకొని ఉన్న గుట్టలో ఈ తంతు గత కొంతకాలంగా జరుగుతుంది. ఈ గుట్టకు ఆనుకొని ఉన్న ఒక సర్వే నంబర్ లో మొత్తం 16 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో సగానికి పైగా ప్రభుత్వ భూమి కాగా, 5 ఎకరాలు పట్టా భూమి. ప్రభుత్వ భూమికి సంబంధించి రిజర్వాయర్ ఏర్పాటు చేసే క్రమంలో 2001లోనే రికార్డు పరంగా బౌండరీస్ ఏర్పాటు చేశారు. కానీ,ఆ హద్దులను రియల్ వ్యాపారులు చెరిపేసి భూ అక్రమలకు పాల్పడుతున్నారు. అంతేకాదు, రిజర్వాయర్, దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు భూములను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి బాధితులకు నష్టపరిహారం కూడా అందజేసింది. ఆ తర్వాత సదరు భూములను ప్రొహిబీటెడ్ జాబితాలో చేర్చింది. అయితే, ఆ భూములకు పకడ్బందీగా హద్దులు నిర్ణయించాల్సిన అప్పటి రెవెన్యూ అధికారులు రికార్డులకే పరిమితమై,ఆ పనిని గాలికి వదిలేసారు. ప్రభుత్వం పరిహారం చెల్లించినా, రైతుల పట్టాదారు పాసుపుస్తకాలలో నుండి ఆ భూములను తొలగించకుండా వదిలేయడంతో రెవిన్యూలో ఉన్న లొసుగులను ఆధారంగా కొందరు స్థానికులు ఓ రెవెన్యూ అధికారి సహకారంతో ఆ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. అంతేకాదు ఆర్.ఎస్.ఆర్ తక్కువగా ఉండడంతో దానిని కూడా పెంచేసి భూవిక్రయాలు జరిపినట్లు తెలుస్తుంది. ఆ తర్వాత దానిని స్థానికులు రియల్ వ్యాపారులకు విక్రయించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. దీంతో సదరు కొనుగోలుదారుడు మైనింగ్, ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండానే ఏకంగా ఎకరాల కొద్ది భూమిలో చెట్లను తొలగించారు. టన్నులకొద్దీ మట్టిని సైతం ఇతర ప్రాంతాలకు తరలించారు. ఫలితంగా సహజ సిద్దంగా ఉన్న గుట్ట రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. 0.75 టిఎంసిల సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ చుట్టూ ప్రభుత్వ భూమిలో మట్టి తరలిస్తున్నా కూడా అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదు అనే ప్రశ్నలు సర్వత్ర ఉత్పన్నమవుతున్నాయి. కొందరు పట్టా భూముల డెవలప్మెంట్ పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి మట్టిని తరలించారని కూడా స్థానికులు చెబుతున్నారు. ఈ రిజర్వాయర్ జనగామ పట్టణానికి తాగునీటి అందించడంతో పాటు, రఘునాథపల్లి,లింగాల గణపురం మండలాలోని వేలాది ఎకరాలకు సాగునీరు, జనగామ కు తాగునీరు అందిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే రిజర్వాయర్కు ఎప్పటికైనా ముప్పు తప్పదు. ఇప్పటికే కొందరు రిజర్వాయర్ గర్భంలోని భూమికి (నీటిలో మునిగిపోయిన) ప్రభుత్వ నుండి నష్టపరిహారం పొంది, ఆ తర్వాత ఆ భూమి రికార్డుల్లో నుండి తొలగించకపోవడంతో వారు మొదట తన కుటుంబ సభ్యుల పేరుట బదిలీ చేసి, ఆ తర్వాత ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన జాబితా అధికారుల వద్ద అందుబాటులో ఉన్నప్పటికీ దానిపై ఏ ఒక్కరు దృష్టి సారించకుండా గాలికి వదిలేశారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత కారణంగా ఇదంతా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఒక్క సర్వే నంబర్ లోనే కాకుండా మిగతా వారు కూడా ఇదే మార్గంలో నడిచేందుకు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవలే ఈ భూములను బదిలాయించకూడదని స్థానికులు కొందరు తహాసిల్దార్ కు ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఆక్రమణలు ఇలాగే కొనసాగినట్లయితే రిజర్వాయర్ కింద భూములను కోల్పోయిన ప్రతి ఒక్కరు తిరిగి కాగితాల మీదనే భూములను బదిలీ చేసుకుంటూ కోట్ల రూపాయలు పొందే అవకాశం ఉంది. ఇలా చేసినట్లయితే భవిష్యత్తులో లాండ్ ఆర్డర్ సమస్యలు అధికమయ్యే అవకాశం ఉంది. అశ్వరావుపల్లి రిజర్వాయర్ చుట్టూ జరుగుతున్న మట్టి తవ్వకాలు,అక్రమ చెట్ల నరికివేత,రికార్డుల్లో భూ బదిలీల భాగవతాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో పెద్ద ముప్పు వాటిల్లే అవకాశం లేకపోలేదు. మట్టిని తరలించిన సదరు రియల్ వ్యాపారులు మైనింగ్ అధికారుల నుండి కూడా ఎలాంటి అనుమతులు పొందలేదని ఆ శాఖ అధికారులే స్వయంగా ధృవీకరిస్తున్నారు. ప్రభుత్వం ఇసుక, మట్టి తదితర వాటిపై సీనరేజస్ టాక్స్లు ఎగ్గొట్టే వారిపై గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకుంటుండగా, ఇక్కడ మాత్రం యదేచ్ఛగా మట్టి వ్యాపారం జరుగుతున్నా ఏ ఒక్క విభాగం అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అందువల్లే రిజర్వాయర్ చుట్టూ ఇన్ని అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు పోతున్నారు. ఇదిలా ఉంటే కొందరు సామాజిక కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండదండలతోనే ఆయన అనుచరులు ఈ దందాలకు పాల్పడుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో విమర్శలు గుప్పిస్తుండగా, కడియం శ్రీహరిని బదనాం చేయాలని కొందరు పనిగట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా ప్రజలకు,ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టుకు,దానికి సంబంధించిన భూములు కబ్జా కాకుండా, ప్రాజెక్టుకు ఎలాంటి హాని జరగకుండా స్థానిక ఎమ్మెల్యే సహా, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇప్పటికైనా సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. చూడాలిమరి అధికార యంత్రాంగం, ప్రభుత్వం దీనిపై ఏ విధంగా స్పందిస్తుందో.

## అధిక వర్షాలకు తీవ్రంగా పంట నష్టం - దిక్కుతోచని పరిస్థిలో రైతాంగం

### పంట నష్టం జరిగిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



అందోల్/సంగారెడ్డి సెప్టెంబర్ 17(విజన్ఆంధ్ర ):అందోల్ నియోజకవర్గం పరిధిలో అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలన్నీ చాలా ఎకరాల్లో నీట మునిగి తీవ్రంగా పంట నష్టం జరిగిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కుంభవృష్టిగా వర్షాలు కురియడంతో రైతులు పండించే వరి,సొయా,మినుము, పత్తి పంటలు వేల ఎకరాలు నీట మునిగి పోయాయాని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైందని అన్నారు. రైతులకు చాలా నష్టం వచ్చింది వెంటనే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి, నష్టం జరిగిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేవిదంగా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.వచ్చే సీజన్ కు రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని ప్రభుత్వంని విన్నవించారు.రైతులకు ఏ ఇబ్బంది కలిగించిన వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

## కానిస్టేబుల్ సురేందర్ ధైర్య సాహసానికి అభినందన

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) సెప్టెంబర్ 17: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు దేవయ్య మానేరు వాగులో చిక్కుకోగా జిల్లా డి ఆర్ ఎఫ్ టీంలోని కానిస్టేబుల్ సురేందర్ ధైర్యసాహసంతో తక్షణమే స్పందించి రైతును సురక్షితంగా రక్షించారు. ఈసందర్భంగా బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో కానిస్టేబుల్ సురేందర్ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభినందించి,ఆయన చూపిన కర్తవ్యనిబద్ధత, ప్రజాసేవ భావానికి గుర్తింపుగా ప్రశంస పత్రం అందజేసి ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు లెక్కచేయకుండా పనిచేసే పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శప్రాయులు అని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కొనియాడారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ ఆర్ సి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నాడు కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు సంపత్ రెడ్డి, యనమల నర్సింహ,పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పుల్లిగిల్ల పరుశురాములు, సోమనబోయిన నాగరాజు,యనమల సాగర్, పెంజర్ల నాగరాజుగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచ్ పుల్లిగిల్ల అంజయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా

- రవాణా ఛార్జీలకే ఇసుక పంపిణీ
- మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి





నర్సాపూర్, సెప్టెంబర్ 17:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సరసమైన ధరలకే లబ్ధిదారులకు ఇసుకను అందించడం జరుగుతుందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో శాండ్ బజార్, వైకుంఠధామ ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు పదివేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం 32, 40 శాతం ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు గతంలో పుస్తెలు మెట్టెలు పెట్టి వైద్యం చేయించుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27 వేల మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు చేయించుకున్నారని ఆయన తెలిపారు .అందుకోసం 900 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 800 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడకుండా మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెదక్ జిల్లాకు 20వేల కొత్త రేషన్ కార్డులు రాష్ట్రానికి 17 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. నిరుపేదలకు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినాలనే ఉద్దేశంతో 12 వేల కోట్లు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికోసం ప్రభుత్వం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో శాండ్ బజారులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు రవాణా ఖర్చు కింద 1200 చెల్లించి పంచాయతీ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకువస్తే శాండ్ బజార్ లో మెట్రిక్ టన్ను చెప్పున ఇసుకను తీసుకెళ్లాలన్నారు . ఇసుక నల్గొండ నుంచి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం నర్సాపూర్ శాండ్ బజార్.లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందని తెలిపారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన మాడల్ ఇందిరమ్మ ఇల్లును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నాగేష్ , మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, రిజ్వాన్, మల్లేష్, అశోక్, రషీద్, తాసిల్దార్ శ్రీనివాస్, టిఎస్ఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**నిక్షయ్ మిత్ర కింద 10 మందికి పోషకాహారం పంపిణీ**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ -17: మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబములి అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయిమిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన పార్టీ నాయకులు



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): బుధవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్ శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, లతో కలిసి జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ గావించి ఘనంగా సమైక్యతా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ షేక్ బందగి దొడ్డి కొమరయ్య ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి లాంటి ఎందరో గొప్ప నాయకుల తెలంగాణ సాయిధ పోరాటాల ద్వారా మరెందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా రాచరిక వ్యవస్థనుండి ప్రజాస్వామ్యం వైపు నడిపించిన గొప్ప రోజని వారి స్ఫూర్తితోనే తొలిదశ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని నేడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ నియంత పాలనతో ముందుకెళుతుందని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తుందని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్. నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, %జీూజ% జి వెంకటేశ్వర్లు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్.ఓ మాలే శరణ్య రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్.. బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్ కాంచనపల్లి రవీందర్రావు కొండూరి సత్యనారాయణ కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి.మాజీ కౌన్సిలర్లు, మారగొని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి, దండంపెల్లి సత్తయ్య గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్, అశోక్ కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి ఊట్కూరు సందీప్ రెడ్డి అలుగుబెల్లి వెంకట్ రెడ్డి గుండెబోయిన జంగయ్య కోట్ల జయపాల్ రెడ్డి కన్నెబోయిన నగేష్, తిప్పర్తి మహిళా అధ్యక్షురాలు కొండ్ర స్వరూప, కంచర్ల విజయ రెడ్డి,దొడ్డి రమేష్ కుందూరు ప్రవీణ్ కుమార్ వింజమూరు లక్ష్మణ్ తగుళ్ళ శీను, కొత్తపల్లి పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు : రక్తదానం అన్నదానం కార్యక్రమాలు

మధిర సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ మధిర టౌన్, రూరల్ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.. మర్సకట్ల స్వర్ణాకర్ సారథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది.. ఈ శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , గల్లా సత్యనారాయణ విచ్చేశారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకు వెళ్లేందుకు నిరంతరం పరిశ్రమిస్తూ దేశంలోని సామాజిక రుగ్మతల ను రూపుమాపేందుకు ప్రయత్నిస్తూ దేశాన్ని ప్రగతి పదంలోకి తీసుకు వెళుతున్నారని ఆర్టికల్ 370 తొలగింపు భవ్యమైన రామ మందిర నిర్మాణం అనాచార చట్టంతో మైనారిటీ మహిళలకు ఇబ్బందిగా మారిన త్రిపుల్ తలాక్ చట్టం తొలగింపు దాని గురించి మహిళలకు ప్రాధాన్యమిస్తూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ల బిల్లు ఆమోదం వంటి ప్రగతిశీల నిర్ణయాలు జరిగాయని అన్నారు. ఆ తరువాత స్థానిక మెయిన్ రోడ్లో ఉన్న వినాయకుని గుడి వద్ద పేదలకు అన్నదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివరాజ్ సుమంత్ గద్దం శ్రీహరి చౌదరి, ఏలూరి నాగేశ్వరరావు, సోమేశ్వరరావు, రామ యోగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు -రక్తదానం చేసిన ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో నిర్మల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ, మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణను నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకున్నారు. ఎంతోమంది యోధుల పోరాటంతో నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిన నేపథ్యంలో బీజేపీ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నిజాం పాలన నుండి విముక్తి లభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి తో పాటు తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరించి పోరాడిన చరిత్ర ఎర్రజెండాదే సిపిఎం




ములుగు సెప్టెంబర్ 17 (విజన్ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణలో భూస్వాముల దౌర్జన్యాలకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సామాన్య ప్రజలను చైతన్య పరిచి సాయుధ పోరాటం నిర్వహించిన చరిత్ర ఎర్రజెండా దేనని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి రత్నం రాజేందర్ లు అన్నారు సిపిఎం ములుగు మండల బాద్యులు రత్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో సభ నిర్వహించి వారుమ మాట్లాడుతూ మాట్లాడుతూ 4000 మంది ప్రాణత్యాగాలతో, లక్షల ఎకరాల భూస్వాముల భూముల్ని స్వాదీనం చేసుకుని పేదలకు పంపిణీ చేసిన ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం వహించిందన్నారు. నైజామ్ రాజుకు దిక్కు తోచక ఇండియన్ గవర్నమెంటుతో రాజీ కుదుర్చుకున్నాడని దానిలో భాగంగానే ఆనాటి కేంద్ర కాంగ్రెస్ హోమ్ మంత్రి వల్లభాయ్ పటేల్ సైన్యాన్ని పంపించాడని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసి, ప్రజలు సాధించిన విజయాలను కాలరాసేందు భూస్వాములతో కలిసి కుట్ర చేశారని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపూర్, ములుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.


## డ్రోన్ పరికరం ధ్వారా పిచికారీ చేస్తే రైతులకు ఖర్చు తగ్గుతుంది



జన్నారం, సెప్టెంబర్ 17 (విజన్ అంధ్ర) : పంట పొలాలలో, చెనులలో రైతులు డ్రోన్ పరికరాల ధ్వారా యూరియా,పోటాష్ పిచికారి చేస్తే ఖర్చు తగ్గుతుందని జన్నారం మండల వ్యవసాయ అధి కారిణి సంగీత తెలిపారు.బుధవారం రోజున మం డలంలోని దేవునిగూడెం గ్రామంలో రైతు గుర్రం గో పాల్ రెడ్డి పొలంలో నూతన వ్యవసాయ యాంత్రిక రణ పద్ధతిలో భాగంగా డ్రోన్ పరికరం సహాయంతో నానో యూరియా, పొటాష్ కలిపి పిచికారి చేయిం చారు. ఈ సందర్భంగా అండ్ మాట్లాడుతూ డ్రోన్ సహాయంతో రెండు గంటల వ్యవధిలో 8 ఎకరాలు పిచికారీ చేయడం చాలా సులభతరంగా సాధ్య మైందని తెలిపారు. డ్రోన్ ద్వారా పంట పొలాల్లో, చేలల్లో పిచికారి చేస్తే నేల, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గించ వచ్చని మన మండలంలోనే లభ్యమవు తున్న డ్రోన్ పరికరాల ఉప యోగాలను గ్రహించి రై తులు లాభాలను అర్జించుకోవాలని రైతులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో రైతులు గుర్రం గోపాల్ రెడ్డి, ,కళ్లెం రితిక్ రెడ్డి, కళ్లెం రత్నాకర్ రెడ్డి తదిత ర రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిన రోడ్ల పునరుద్ధరణ పనులను పరిశిలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్17 (విజన్ఆంధ్ర): భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్లను రోడ్ల పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశిలించారు.సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడుబ్బుడి రోడ్డు వరకు గల బంద రామేశ్వరంపల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అనిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు.ఈ కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

# టీపీఎస్ కావ్య సొంత రూల్స్ - జీవోలు ఫూల్స్...!

**బోడుప్పల్ టౌన్ ప్లానింగ్‌లో పర్మిషన్ మాఫియా...**
**జీవో 131 ను తుంగలో తొక్కిన ప్లానింగ్ అధికారులు.....?**
**కోర్టు కేసులో ఉన్నా కావ్య సిగ్నల్ ఇస్తే క్షణాల్లో పర్మిషన్**
**అక్రమాల జోరు అధికారులు నిశ్శబ్దం...**
**అవినీతి అడ్డాగా పట్టణ ప్లానింగ్ విభాగం**
**సామాన్యులకు కఠిన నిబంధనలు**
**- బిల్డర్లకు రెడ్ కార్పెట్**
**బిల్డింగ్ పర్మిషన్లను రద్దు చేస్తాం..**
**బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్**



బోడుప్పల్ ,సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం ఇప్పుడు నిజంగానే "పర్మిషన్ మాఫియా" అన్న కొత్త పేరుతోనే ప్రజల్లో చర్చనీయాంశమవుతోంది.
జీవోలు, చట్టాలు, నిబంధనలు అన్నీ పక్కన పెట్టి టీపీఎస్ కావ్య సిగ్నల్ ఇస్తే చాలు – కోర్టు కేసులో ఉన్నా, భూమి వివాదంలో ఉన్నా, రోడ్డు రిజర్వేషన్‌లో ఉన్నా క్షణాల్లో పర్మిషన్ మంజూరు అవుతుందన్న ఆరోపణలు ఊపందుకుంటున్నాయి.సామాన్యులకు కార్యాలయంలో చుట్టూ నెలల తరబడి ప్రదక్షణలు చెపిస్తారు. ఒక్కో పేపర్ కి డజన్ల సంతకాలు కావాలి. కానీ పెద్ద రియల్టర్లు, బిల్డర్లు వచ్చేసరికి ఒకే సారి గ్రీన్ సిగ్నల్ ఇదేంటి న్యాయం...?అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉండి ఎవరు నోరు తెరవకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోంది. కావ్య దయా దక్షిణాలు ఉంటే – పర్మిషన్ కోసం చట్టం, జీవోలు, డాక్యుమెంట్లు అవసరం లేదు. కానీ ఆమె సొంత రూల్స్ లేకపోతే సాధారణ ప్రజలకు ఎన్ని కష్టాలు పడినా, ఎన్ని సార్లు తిరిగినా పని జరగదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీవో 131 ను, మున్సిపల్ యాక్ట్ 130 ను పట్టించుకోకుండా అనుమతులు ఇస్తే పట్టణం మొత్తం భవిష్యత్తు దెబ్బతింటుంది.జీవోలు పక్కన పెట్టి "కావ్య తన సొంత రూల్స్ అమలు చెస్తున్న



ఉన్నతాధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కావ్య పని తీరుపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని స్వయాన కమిషనరే వెల్లడించడం గమన్హరం. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ జరుపాలని ప్రజలు డిమాండ్ చెస్తున్నారు.

**జీవో 131 ను తుంగలో తొక్కిన ప్లానింగ్ అధికారులు ?**

2020 ఆగస్టు 26న ప్రభుత్వం విడుదల చేసిన జీవో 131 ప్రకారం, వ్యవసాయ భూములను అక్రమంగా ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేయరాదని, మున్సిపల్ పర్మిషన్లు ఇవ్వకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి.కానీ కావ్య జీవో ను తుంగలో తొక్కి తన ఇష్టారాజ్యం పర్మీషన్లు ఇవ్వడం వెనుక ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

**కోర్టు కేసులో ఉన్నా కావ్య సిగ్నల్ ఇస్తే క్షణాల్లో పర్మిషన్..?**

పలు కోర్టులలో వివిధ కేసులు మరియు స్టేటస్కో నడుస్తున్నప్పటికీ, కబ్జాదారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడిన టౌన్ ప్లానింగ్ టిపిఎస్ గృహ నిర్మాణ అనుమతి పత్రాలు ఇవ్వడంతో కోర్టుల మీద ఈమెకు గౌరవం కూడా లేదని తేటతెల్లమవుతుంది.

**సామాన్యులకు కఠిన నిబంధనలు – రియల్టర్లకు రెడ్ కార్పెట్**

సాధారణ పౌరులు చిన్న అనుమతి తెచ్చుకోవడానికే ఏడాది తిరగాలి. కానీ రియల్టర్లు, ప్రభావశీలులు మాత్రం వారం రోజుల్లోనే బిల్డింగ్ పర్మిషన్లు పొందుతున్నారు.ఇది ప్లానింగ్ విభాగమా? లేక రియల్టర్లకు ప్రత్యేక ఆఫీసా...? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**లంచం లేకపోతే ఫైల్ కదలదు..,..**

లంచం కట్టని ఫైల్ ఎప్పటికీ పెండింగ్. టేబుల్ మీద నుంచే కదలదు. కానీ ముడుపులు ఇచ్చినవారి ఇంటి వద్దకే అనుమతులు చేరతాయని స్థానికులు విరుచుకుపడుతున్నారు.

**పర్మిషన్ పై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరపాం: మీసాల కృష్ణ,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి**



బోడుప్పల్ టౌన్ ప్లానింగ్‌లో పర్మిషన్ మాఫియాను అరికట్టాలని, ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.లంచం లేకుండా పర్మిషన్ రాదు అన్న పరిస్థితి వెంటనే ఆగాలి. లేకపోతే అభివృద్ధి కాదు, అవినీతి మాత్రమే మిగులుతుంది

**టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతి మచ్చుకు కొన్ని........!!**

కార్పొరేషన్ లోని 13వ డివిజన్ లో పర్మీషన్ ఇచ్చాక రిజిస్ట్రేషన్ జరిగింది.
16వ డివిజన్ లో ఎలాంటి పత్రాలు లేకుండా ఇంటి నెంబర్ల పేరుతో పర్మీషన్
2వ డివిజన్ లో కోర్టు కేసు ఉండగా పర్మిషన్
15వ డివిజన్ లో 131జీవో కు విరుద్ధంగా పర్మీషన్లు
1వ డివిజన్ లో ప్రజా ప్రయోజనాలకు వాడే స్థలానికి హైడ్రా బోర్డు నాటిన పర్మీషన్

**బిల్డింగ్ పర్మిషన్లను రద్దు చేస్తాం: బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్**

కోర్టులలో పలు కేసులు ఉండగా బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చిన టిపిఎస్ ను వాస్తవాలను తెలుసుకొని విచారణ జరిపి బిల్డింగ్ పర్మిషన్లను రద్దు చేస్తాం.

## మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు"

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీ రాజ్ భూపాల్ గౌడ్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ , బీజేపీ ఆదిభట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదిభట్లలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. "నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి సాధించేందుకు ప్రజలు చేసిన వీరోచిత పోరాటం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. "మోదీ జన్మదినం సందర్భంగా వారిని స్పూర్తిగా తీసుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం సమాజానికి ఎంతో మేలుచేసే పని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలు రక్షించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ,ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ గజ్జల నర్సింహా రెడ్డి , బీజేపీ



మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరెడ్డి నర్సింహా రెడ్డి , నోముల దయానంద్ గౌడ్ , బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ కో–కన్వీనర్ నారాయణ యాదవ్ , సేవా పక్ష కో–కన్వీనర్ మధుకర్ రెడ్డి గారు, బీజేపీ నాయకులు ఉడతల అశోక్ , యాచారం మండలం బీజేపీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

## వరంగల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ

వరంగల్ జిల్లా ప్రతినిధి.సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): వరంగల్ ఓ సిటీ ఎదురుగా గల ఐడిడిసి మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. ఆంతకుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసీలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ



వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి , డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆరులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు - శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు



తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు ఉపస్థితులయ్యారు. జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు వద్దు జీవితం ముద్దు

### మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్ ఎస్.ఎమ్.యాదవ్

ములుగు సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మోటివేషన్ స్పీకర్ ఎస్ఎం యాదవ్ ఆధ్వర్యంలో ములుగు మూడు స్కూళ్ల 1200 విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన... మాదక ద్రవ్యాలు వాడకం వల్ల జరిగే నష్టాలను, వివరించడం జరిగింది. విద్యార్థి దశలోనే తిరస్కరించినట్లయితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. అంతేగాక విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు కూడా నిర్వహించడం జరిగినది. నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళిక







బద్ధంగా ముందుకెళ్ళినప్పుడు తాను అనుకున్న గమ్యాన్ని చేరుకోగలరని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిఐ భూపాల్ పల్లి ములుగు క్లబ్ సభ్యులు క్రాంతి కుమార్, రమణాచారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ .దేవిక, టీచర్స్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ రేజీ చాకో , మధుసూదనా చారి , మిగతా టీచర్స్ , గవర్నమెంటు హై స్కూల్ హెడ్మాస్టర్ మాస్టర్ కె వినోద్ కుమార్ , ఆదిరెడ్డి టీచింగ్ సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ప్రైమరీ పాఠశాలలో తాత్కాలిక (ఆయా)పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి



ములుగు సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విద్యా సంవత్సరం 2025-26 నకు గాను ములుగు మండలములోని ప్రభుత్వ డిఎన్టిపిఎస్ మాన్సింగ్ పాఠశాల యందు తాత్కాలికముగా విధులు నిర్వహించుటకు గాను ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ (01),ఆయా(01) పోస్టులకు దరఖాస్తులు కోరనైనది 20.09.2025 మధ్యాహ్నం 02:00 గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము ములుగు నందు తీసుకోబడతాయన్నారు. (1) స్త్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ నకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ (10o2) సమానము ఉండాలి. ప్రతినెల 8 వేల రూపాయల జీతం ఇవ్వనున్నట్లు, (2) ఆయా పోస్టు నకు కనీస విద్యార్హత 7వ తరగరి కలిగి ఉండాలనీ ప్రతి నెల 6వేల గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక సంబంధిత గ్రామ పరిధి నకు చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.వయస్సు 18 సం.నుండి 44 సంవత్సరములు మాత్రమే ఉండాలి. పూర్తి వివరాలకు ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి ని సంప్రదించవచ్చును.


## జగిత్యాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల కలెక్టరేట్ లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లు కలిసి రాష్ట్ర బీ. సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా సాధించిన ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణ కర్తలు విశ్వకర్మలు - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా సెప్టెంబర్17(విజన్ ఆంధ్ర ప్రతినిధి)తమ సృజనాత్మక శక్తితో నూతన ఆవిష్కరణలు చేసే సమాజ నిర్మాణ కర్తలు విశ్వకర్మలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. బుధవారం విశ్వ కర్మ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొని మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేసి మహిళల స్వయ శక్తితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గన్నోజు మోహనా చారి, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.